## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వారా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:14 | ఆదివారం ఆగస్ట్ 23, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## దౌత్యనీతి అంటే టీ20లే కాదు..

### టెస్టులూ ఉంటాయి: జైశంకర్

దౌత్యం, భౌగోళిక రాజకీయాలను ఎల్లప్పుడూ త్వరిత ఫలితాల దృష్టితో అంచనా వేయలేమని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. కొన్ని అంతర్జాతీయ సవాళ్లకు సహనం, దీర్ఘకాలిక నిబద్ధత అవసరమని చెప్పారు. 'ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్'ను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రస్తుత దౌత్యనీతి 'టీ20 క్రికెట్'ను పోలి ఉందా? అనే ప్రశ్నకు ఆయన ఈమేరకు స్పందించారు.

"అంతర్జాతీయ సంబంధాలు సుదీర్ఘమైన, అనిశ్చిత ప్రక్రియలతో కూడుకున్నవి. భౌగోళిక రాజకీయ సమస్యలకు ప్రభుత్వాలు, మీడియా త్వరితగతిన పరిష్కారాలు కోరుకుంటాయి. కానీ వీటి పరిష్కారం సుదీర్ఘకాలంలో రూపుదిద్దుకుంటుంది. పేజి 2లో ▶



## సీఎం యోగి సహా 52మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు..!

### వచ్చే ఏడాది యూపీలో అసెంబ్లీ ఎన్నికలు

- సీఎం యోగి సహా 52 మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు
- జాబితాలో అఖిలేశ్ యాదవ్, మాయావతి కూడా
- ఒక్కో జాకెట్ ధర రూ.10 లక్షలు
- జాకెట్లు పొందిన వారిలో 11 మంది రాష్ట్ర మంత్రులు
- మరో 98 మంది నేతలు, ప్రముఖులకు భద్రత
- ఎన్నికల సన్నాహాల్లో బీజేపీ సర్వేలు
- నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి, అభ్యర్థుల




2లో

## ఏపీలో 10,060 ఉద్యోగాలు..

### జాబ్ క్యాలెండర్ వచ్చేసింది..




- ఏపీలో 10,060 ఉద్యోగాలు.. జాబ్ క్యాలెండర్ 2026 విడుదల
- నాలుగు దశల్లో ఉద్యోగాల భర్తీ
- సెప్టెంబరు, అక్టోబరులో నోటిఫికేషన్లు
- గ్రూప్-1లో 149 పోస్టులు
- గ్రూప్-2లో 673 ఉద్యోగాలు
- విద్యాశాఖలో 2,995 పోస్టులు

2లో

## చంద్రంపాలెం పాఠశాల పేరు చెబితే.. వర్షం గుర్తొస్తుంది:

### మంత్రి లోకేశ్



2లో

- చంద్రంపాలెం పాఠశాలకు మంత్రి లోకేశ్ సందర్శన
- రూ.6.48 కోట్లతో పాఠశాల పునర్నిర్మాణ పనులు
- ఆర్వో ప్లాంట్, క్రీడా ప్రాంగణాల ప్రారంభం
- క్రికెట్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ కోర్టులు అందుబాటులోకి
- వాకింగ్ ట్రాక్ ప్రారంభం




## లండన్ యూనివర్సిటీని సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

### తెలంగాణకు ప్రపంచస్థాయి విద్యాసంస్థలే లక్ష్యం

- లండన్ యూనివర్సిటీని సందర్శించిన సీఎం రేవంత్ బృందం
- హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటుపై లండన్ వర్సిటీ ఆసక్తి
- విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్యాలపై చర్చ
- కేంబ్రిడ్జ్ వర్సిటీ ప్రతినిధులతో సీఎం సమావేశం
- హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటుకు ఆహ్వానం
- ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లపై చర్చ
- హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యం
- తెలంగాణతో కలిసి పనిచేసేందుకు కేంబ్రిడ్జ్ ప్రొఫెసర్ల ఆసక్తి

తెలంగాణకు ప్రపంచస్థాయి విద్యాసంస్థలను తీసుకురావడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు బృందం లండన్ యూనివర్సిటీని సందర్శించింది. తెలంగాణలో ఉన్న అవకాశాలపై ఆ వర్సిటీ ప్రతినిధులతో సీఎం బృందం చర్చించింది. హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటుకు ఆలోచిస్తున్నట్లుగా లండన్ వర్సిటీ ప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు.

అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి తన బృందంతో కలిసి కేంబ్రిడ్జ్ వర్సిటీకి వెళ్లారు. ఆ వర్సిటీ ప్రతినిధులతో సమావేశమై విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై చర్చించారు. హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటు చేసి ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలకు హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలను వివరించారు. రాజధాని నగరాన్ని ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దే తమ ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని మార్కెటింగ్‌కు చెందిన ప్రొఫెసర్లు జయదీప్ ప్రభ్, వెంకట శిరీష్ గండికోట తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఓట్లడిగే ప్రసక్తే లేదు:

### మంత్రి పొంగులేటి



- నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు.. ఓట్ల కోసం కాదు
- ఇళ్లిచ్చి ఓట్లు అడిగే ప్రసక్తే లేదు:
- అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు
- కొత్త టెక్నాలజీతో ఇందిరమ్మ మోడల్ టవర్స్
- నిజామాబాద్‌లో హౌసింగ్ టవర్ నిర్మాణ పనుల పరిశీలన
- పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన
- నిర్మాణంలో ఉన్న ఇళ్ల పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు

2లో

## గచ్చిబౌలి ఘటన..

### అలాంటి భవనాలన్నీ కూల్చేస్తాం: రంగనాథ్



2లో

- గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో అక్రమ భవనాలపై హైడ్రా కొరడా
- 50 గజాల్లో ఏడంతస్తుల భవనం.. పైగా పెంట్‌హౌస్
- నిబంధనలకు విరుద్ధమైన భవనాలు కూల్చివేస్తాం:

## డీఎస్సీలో అవకతవకలు జరగలేదు..

### జరగనివ్వను: సీఎం చంద్రబాబు



- మెగా డీఎస్సీలో ఎలాంటి అవకతవకలు జరగలేదు
- అవకతవకలు జరగనివ్వను: సీఎం చంద్రబాబు
- మెరిట్ ఆధారంగానే పోస్టుల భర్తీ
- కేంద్ర నిబంధనల ప్రకారమే క్రీడా కోటా
- డీఎస్సీపై 350 పిటిషన్లు వేశారు
- ఉపాధ్యాయులను అగౌరవపరిచే కుట్రకు వైకాపా తెరలేపింది
- వైకాపా హయాంలో గ్రూప్-1 నియామకాల్లో అవకతవకలు
- ఎన్నికల్లో డబ్బు ప్రభావం తగ్గించాలి
- రాజకీయాల్లోనూ ప్రక్షాళన అవసరం
- నకిలీ మద్యంతో వేలాది మంది మృతి చెందారని చంద్రబాబు ఆరోపణ

అనకాపల్లి: మెగా డీఎస్సీలో ఎలాంటి అవకతవకలు జరగలేదని సీఎం చంద్రబాబు మరోసారి తేల్చి చెప్పారు. అన్ని ఉద్యోగాల్లో చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే క్రీడా కోటా అమలు చేశామన్నారు. ఉపాధ్యాయులను అగౌరవపరిచే కుట్రకు వైకాపా తెరలేపిందని మండిపడ్డారు. వైకాపా హయాంలో గ్రూప్ 1 నియామకాల్లో అవకతవకలకు పాల్పడి.. ఏపీపీఎస్సీని అస్తవ్యస్తం చేశారన్నారు. అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం ఎ.కోడూరులో నిర్వహించిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. పేజి 2లో ▶

## నేను కూడా ఒక పాలిటెక్నిక్ విద్యార్థినే..

### మీ కష్టాలు నాకు బాగా తెలుసు : హరీశ్ రావు

పాలిటెక్నిక్ కళాశాలలను ఐటీఐలతో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సిద్దిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రాజ్ గోపాల్ పేట్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు విద్యార్థులను చూసి ఆగి వారికి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. నేను కూడా ఒక పాలిటెక్నిక్ విద్యార్థినే.

2లో



## కనకదుర్గమ్మను దర్శించుకున్న గోవా సీఎం



2లో

## భూభారతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి: కిషన్ రెడ్డి



2లో

# సంపాదకీయం

## ఆధునిక భారతానికి అతనే సర్కార్ !!

'భారతీయ చరిత్రకారులమైన మేము, ఏ ఇతర అజెండాను అనుసరించకుండా సొంత అజెండా ప్రకారమే రాయాలనుకున్న చరిత్రలనే రాశాము. అయితే ఇది గతించిన విషయం. ఆ మేధా స్వేచ్ఛ ఇప్పుడు లభించడం లేదు. అది వేగంగా కనుమరుగవుతున్నట్లు కనిపిస్తోంది'-- దశాబ్దాల తన మేధా కృషిని సింహావలోకనం చేసుకుంటూ ఆధునిక భారతదేశ చరిత్రకారుడు సుమిత్ సర్కార్ విచారగ్రస్తంగా చేసిన వ్యాఖ్యలవి.

ప్రతిభావంతమైన, సూత్రబద్ధమైన భారతీయ మార్క్సిస్ట్ చరిత్రకారులలో అగ్రగణ్యుడిగా సుదీర్ఘమైన, మేధో సంపద్వంతమైన జీవితాన్ని గడిపిన సుమిత్ సర్కార్ ఇతరులు రుద్దిన మూడు చారిత్రక అజెండాలను ఎదుర్కోవలసివచ్చింది. మొదటిది-- గతాన్ని ఆర్థిక నియతి దృక్కోణంలో అధ్యయనం చేసే పిడివాద మార్క్సిజం; రెండోది-- పోస్ట్ మోడర్నిజం, పోస్ట్ కలోనియలిజంల అంతస్సంబంధ ధోరణి. మానవ సామాజిక ప్రవర్తన అధ్యయనంలో అత్యంత ప్రభావశీలమైన ఈ మేధో ధోరణి అమెరికాలో స్థిరపడిన లేదా ఆ దేశంలో ఉన్నత విద్యాభ్యాసం చేసిన భారతీయులను మరీ ముఖ్యంగా బెంగాలీ విద్యాధికులను విశేషంగా ఆకర్షించింది. మూడోది-- సంఘ్ పరివార్ మతపరమైన మెజారిటేరియనిజం.

పోస్ట్ మోడర్నిజం, పోస్ట్ కలోనియలిజం ఆలోచనా స్రవంతుల ప్రభావ పరిధిలోనే ఉండిపోయేందుకు సుమిత్ సర్కార్ నిరాకరించారు. ఈ రెండు అత్యాధునిక చింతనాధోరణులను తిరస్కరించడంలో సబాల్టర్న్ స్టడీస్ స్కూల్ లోని తన సహచరుల కంటే చాలా కచ్చితమైన, స్పష్టమైన వైఖరిని ఆయన తీసుకున్నారు. వ్యక్తి జీవితంలోను, సమాజ గమనంలోను ఆర్థిక శక్తులు నిర్వహించే పాత్రకు పోస్ట్ మోడర్నిజం, పోస్ట్ కలోనియలిజం తక్కువ ప్రాధాన్యమివ్వడాన్ని సుమిత్ సర్కార్ ఆమోదించలేకపోయారు. సంఘ్ పరివార్ హిందుత్వ భావజాలాన్ని ఆయన నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. గతించిన యుగాల చరిత్రపై సంఘ్ తప్పుడు అవగాహనలు, వర్తమానంలో ప్రజాస్వామ్యానికి, బహుళత్వవాదానికి వాటి వల్ల ఎదురవుతున్న విషమ పర్యవసానాల కారణంగానే సంఘ్ పరివార్ ఔదలదాల్చిన మతపరమైన మెజారిటేరియనిజంను సుమిత్ సర్కార్ అమితంగా గర్హించారు. మార్క్సిజంతో సుమిత్ సర్కార్ సంబంధం మరింత సంక్లిష్టమైనది. మార్క్సిస్టు చింతనలోని ఆర్థిక నిర్ణయవాదంతో ఆయన పూర్తిగా ఏకీభవించలేదు. భారతదేశంలో సామాజిక అసమానతలకు కులం, జెండర్ మూల స్తంభాలని, వర్గానికి ఉన్న ప్రాధాన్యమే ఆ రెండిటికీ ఉన్నదని ఆయన గుర్తించారు. సుమిత్ సర్కార్ తన సహచర చరిత్రకారులను దృష్టిలో ఉంచుకుని రాసిన పరిశోధనా పత్రాలలో గానీ, సామాన్య పాఠకులను దృష్టిలో ఉంచుకుని రాసిన వ్యాసాలలో గానీ మార్క్సిస్టు సిద్ధాంత పరిభాష ఉండదు. నాకు తెలిసినంతవరకు ఆయన ఏ కమ్యూనిస్టు పార్టీలోనూ ఎప్పుడూ సభ్యుడిగా లేరు. సుమిత్ సర్కార్ మొదటి పుస్తకం 'ది స్వదేశీ మూవ్‌మెంట్ ఇన్ బెంగాల్ (1903--1908) 1973లో ప్రచురితమయింది. బెంగాల్ విభజనకు ప్రతిస్పందనగా ప్రజ్వరిల్లిన ఈ స్వదేశీ ఉద్యమం యావద్భారతావనిలో రగిల్చిన అపూర్వ సామాజిక, రాజకీయ చైతన్యాన్ని ప్రతిభావంతంగా వివరించడంతో పాటు ఆ ఉద్యమ వైఫల్యాలను కూడా ఆయన నిశితంగా విశ్లేషించారు. 1997లో ప్రచురితమైన సుమిత్ సర్కార్ మరో పుస్తకం 'రైటింగ్ సోషల్ హిస్టరీ'లో బెంగాలీలకు ఆరాధ్యులు అయిన రామకృష్ణ పరమహంస, ఈశ్వరచంద్ర విద్యాసాగర్‌పై వ్యాసాలతో పాటు రాజకీయ భావజాలాల్లో కులం నిర్వహిస్తున్న పాత్ర, తాను అభిమానించే, లేదంటే ఆమోదించలేని చరిత్ర రచనా సంప్రదాయాలపై నిశిత విమర్శలతో కూడిన వ్యాసాలున్నాయి. ప్రస్తావిత రెండు పుస్తకాలూ మళ్లీ మళ్లీ చదవవలసిన పుస్తకాలే, సందేహం లేదు. అయితే సుమిత్ సర్కార్ రచనలలో అత్యంత ప్రసిద్ధమైనది 'మోడరన్ ఇండియా: 1885--1947.' మన స్వాతంత్ర్యోద్యమంపై సమగ్రమైన, ప్రామాణికమైన రచన అది. వలసపాలన చివరి దశాబ్దాల్లో ఘటనలు, పరిణామాలు, సామూహిక జాతీయవాదం ఆవిర్భావాన్ని సుమిత్ సర్కార్ అనితరసాధ్యంగా వివరించారు. 'మోడరన్ ఇండియా' రాయడంలో తన రెండు ఉద్దేశ్యాలను ఆ పుస్తకం ముందుమాటలో ఆయన ఇలా పేర్కొన్నారు: 'మొదటిది-- రాజకీయ, సామాజిక, ఆర్థిక చరిత్రలోని ప్రత్యేక సమస్యలపై ఇటీవలి కాలంలో వెలువడిన అనేక పరిశోధనా గ్రంథాలను, ఇంకా వెలికితీసిన అపార సమాచారాన్ని ఒక చోట చేర్చడం; రెండవది-- నాయకుల కార్యకలాపాలు, ఆదర్శాలు లేదా వర్గ పోరాట వ్యూహాలకే జాతీయవాద చరిత్ర రచన ఇస్తున్న ప్రాధాన్యానికి ప్రత్యామ్నాయంగా.. కింది స్థాయి నుంచి (అంటే సామాన్య ప్రజల కోణం నుంచి) చరిత్రను రచించే అవకాశాలను పరిశీలించడం'. ఈ రెండు ఉద్దేశ్యాలు సంపూర్ణంగా నెరవేరాయి. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ఉపఖండంలోని అన్ని ప్రాంతాలకు ఆయన సమప్రాధాన్యమిచ్చారు. మరీ ముఖ్యమైన విషయమేమిటంటే భారత జాతీయ కాంగ్రెస్ నిర్వహించిన పోరాటాలు ఉద్యమాలకే కాకుండా, పరాయి పాలకులపై ఆదివాసీల, రైతుల తిరుగుబాట్లకు కూడా సమంజసమైన ప్రాధాన్యాన్ని సుమిత్ సర్కార్ ఇచ్చారు. హిందూ--ముస్లింల మధ్య విభేదాలు ఊపిరిపోసుకున్న తీరుతెన్నులు, దేశ విభజన విషాద ఘటనలను ఆయన గొప్ప నైపుణ్యంతో, కచ్చితత్వంతో వివరించారు. ఈ విశిష్టతల కారణంగానే, ప్రచురితమైన 43 సంవత్సరాల అనంతరం కూడా సుమిత్ సర్కార్ విరచితమైన 'మోడరన్ ఇండియా' భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రపై అత్యుత్తమ ఏక సంపుటి పుస్తకంగా వెలుగొందుతోంది. 'మోడరన్ ఇండియా'లో కులంపై సుమిత్ సర్కార్ చూపిన శ్రద్ధ మార్క్సిజంపై ఆయన సంప్రదాయ విరుద్ధ వైఖరులను స్పష్టం చేస్తోంది. అంతకంటే ముఖ్యంగా మహాత్మాగాంధీ చారిత్రక ప్రాధాన్యంపై ఆయన భావాలు, అభిప్రాయాలు వారసత్వంగా సంక్రమించిన మనో వైఖరులను ఆయన ఎంతగా విడనాడారో కూడా స్పష్టం చేస్తాయి. మహాత్మాగాంధీ అహింసాత్మక పోరాటం విప్లవ కార్యాచరణ నుంచి ప్రజలను దూరం చేసే కపట వ్యూహమని మార్క్సిస్టు సిద్ధాంతకర్తలు రజనీ పామీదత్, మానవేంద్రనాథ్ రాయ్ అభిప్రాయపడ్డారు. అలాగే మత సామరస్యానికి మహాత్ముడు ఇచ్చిన ప్రాధాన్యం వర్గ పోరాటాల నుంచి జన బాహుళ్యాన్ని వేరు చేసే యుక్తి మాత్రమేనని కూడా ఆ ఇరువురు తీవ్రంగా విమర్శించారు. అయితే సుమిత్ సర్కార్ ఆ ఇరువురితో విభేదిస్తూ గాంధీ రాజకీయాలలో చాలా లోతైన నైతిక అంశాలు ఉన్నాయని అర్థం చేసుకున్నారు. గాంధీకి సంబంధించి అహింస, సత్యాగ్రహం అనేవి 'ఒక గాఢమైన అనుభూతితో రూపుదిద్దుకున్న విశిష్ట తాత్వికతలు అని, వాటిలో మౌలికత ఉన్నదని, అది గణనీయమైనదేకాక విస్మరించరానిద'ని ఆయన స్పష్టం చేశారు. గాంధీ గురించిన సత్యాన్ని సర్కార్ సరిగానే గుర్తించారు. 'సత్యాన్వేషణే మానవ జీవిత లక్ష్యం' అని మహాత్ముడు అన్నారు. ఆయన ఇంకా ఇలా స్పష్టంగా చెప్పారు: 'అంతిమ సత్యాన్ని ఎవరూ పూర్తిగా తెలుసుకోలేరు. ఎవరికి వారు తమకు తోచిన పాక్షిక సత్యాన్ని ఇతరులపై హింస ద్వారా రుద్దడం పాపకార్యమే'. 1920ల తుదినాళ్ల పరిణామాలను చర్చిస్తూ గాంధీ గురించిన తన భిన్నాభిప్రాయాన్ని సుమిత్ సర్కార్ వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించిన వేళ మతోన్మాదం పెచ్చరిల్లి, భయంకరమైన హత్యాకాండ చోటుచేసుకున్నప్పుడు హిందువులు--ముస్లింల మధ్య సామరస్యాన్ని నెలకొల్పేందుకు నౌఖాళీలో గాంధీ శాంతియాత్ర నిర్వహించారు. ఆ తరువాత ఢిల్లీ, కలకత్తాలో నిరాహార దీక్షలు చేశారు. ఈ పరిణామాలు 'మహాత్ముని అత్యుత్తమ ఘడియలు' అని సుమిత్ సర్కార్ అభివర్ణించారు. మోడరన్ ఇండియా చివరి అధ్యాయంలో ఆయన ఇలా రాశారు: 'మహాత్మాగాంధీ నిజమైన గొప్పతనం, విశిష్ట గుణాలు ఆయన జీవితం తుదినాళ్లలో స్పష్టంగా కనిపించాయి'. ప్రపంచం ముక్తకంఠంతో ఒప్పుకున్న సత్యమిది. కొత్తగా వెలుగులోకి వచ్చిన ప్రాథమిక చారిత్రక సమాచారం ఆధారంగా, అవసరమైతే తన అభిప్రాయాలను మార్చుకోవడానికి సుమిత్ సర్కార్ వెనుకాడేవారు కాదు. ఆయన గొప్ప వచన రచయిత. పదాలను గొప్ప నైపుణ్యంతో ఉపయోగించేవారు. తన భావాలను సూటిగా, స్పష్టంగా చెప్పేవారు. లయబద్ధమైన వాక్యాలను సృష్టించడంలో ఆయనకు ఆయనే సాటి. ఈ కారణంగానే ఆయన పుస్తకాలు విద్వత్ లోకాన్ని దాటి సామాన్య పాఠకులకు ప్రీతిపాత్రమయ్యాయి. సుమిత్ సర్కార్ స్ఫూర్తిదాయక అధ్యాపకుడు కూడా. ఆయన బోధనా విధానం గాంధేయ పద్ధతిలోను, ప్రజాస్వామ్యయుతంగాను ఉండేదని జర్నలిస్ట్ రావిశ్ కుమార్ ప్రశంసించారు.

## ఏపీలో 10,060 ఉద్యోగాలు..

మొదటిపేజీ తరువాయి

అమరావతి: నిరుద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీపికబురు చెప్పింది. మొత్తంగా 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ 2026ను విడుదల చేసింది. మొత్తం నాలుగు దశల్లో ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో నోటిఫికేషన్లు విడుదల చేయనున్నారు. గ్రూప్- 1లో 149 పోస్టులు, గ్రూప్- 2లో 673 ఉద్యోగాలు, విద్యాశాఖలో 2,995 పోస్టుల (టీచర్ పోస్టులు సహా)తో పాటు పోలీస్, ఫైర్, జైళ్లు, అటవీ, పశు సంవర్ధక, ఎక్సైజ్, ఇంజినీరింగ్, విద్యుత్ తదితర శాఖల్లో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు ఆర్థికశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

మొత్తం నాలుగు దశల్లో 10వేలకు పైగా ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల చేయగా.. తొలి దశలో 1,523 పోస్టులు (ఉన్నత విద్యాశాఖ ద్వారా మే 15నే నోటిఫికేషన్ జారీ చేసి భర్తీ ప్రక్రియ ప్రారంభించారు).

రెండో దశలో 3,231 పోస్టులకు సెప్టెంబర్ 15న నోటిఫికేషన్ ఇస్తారు. దీనికింద గ్రూప్-1 ఉద్యోగాలతో పాటు, పోలీస్, అటవీ, పశుసంవర్ధక తదితర శాఖల్లో ఖాళీలను భర్తీ చేయనున్నారు.

మూడో దశలో 2,311 పోస్టులకు అక్టోబరు 15న నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ఇందులో భాగంగా గ్రూప్-2, ఎక్సైజ్, ఇంజినీరింగ్, విద్యుత్ శాఖల్లో భారీగా పోస్టులు భర్తీ చేస్తారు.

నాలుగో దశలో 2,995 పోస్టులకు అక్టోబర్ 15న డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖలో టీచర్ పోస్టులతో పాటు మరికొన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తారు. పూర్తి వివరాలను ఈ కింది పీడీఎఫ్‌లో చూడొచ్చు.

## కనకదుర్గమ్మను దర్శించుకున్న గోవా సీఎం

మొదటిపేజీ తరువాయి

ఇంద్రకీలాద్రి: గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ శనివారం బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. పర్యటనలో భాగంగా ఇంద్రకీలాద్రికి చేరుకున్న ఆయనకు దేవస్థాన ధర్మకర్తల మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), కార్యనిర్వహణాధికారి (ఈఓ) వి.కె. శీనా నాయక్ స్వాగతం పలికారు. అనంతరం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం.. శేషవస్త్రం, అమ్మవారి పవిత్ర చిత్రపటం, తీర్థప్రసాదాలను అందించారు. అంతకుమందు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న సీఎంకు.. జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ స్వగతం పలికారు.

## చంద్రంపాలెం పాఠశాల పేరు చెబితే.. వర్షం గుర్తొస్తుంది:

మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం: భీమిలి నియోజకవర్గం పరిధిలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ఐటీ, విద్యా శాఖల మంత్రి లోకేశ్ (రాశీనివంష్ట్ర) సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రికి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. పాఠశాలలో సుమారు రూ. 6.48 కోట్లకు పైగా నిధులతో చేపట్టిన పునర్నిర్మాణ పనులను భీమిలి, గాజువాక ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు, జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్‌తో కలసి మంత్రి లోకేశ్ ప్రారంభించారు. స్కూల్‌లో తాగునీటి ఆర్వో ప్లాంట్, క్రికెట్, వాలీబాల్ కోర్టు, బాస్కెట్ బాల్, వాకింగ్ ట్రాక్‌ల ప్రాంగణాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో వాలీబాల్, బాస్కెట్ బాల్ ఆడి సందడి చేశారు. కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. "చంద్రంపాలెం పాఠశాలకు రావడం ఇది మూడో సారి. వచ్చిన ప్రతి సారీ భారీ వర్షం కురుస్తోంది. ఈ పాఠశాల పేరు చెబితే వర్షం గుర్తొస్తుంది. మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న పాఠశాలకు కూడా నేను మూడుసార్లు వెళ్లలేదు" అని సరదాగా వ్యాఖ్యానించారు.

## భూభారతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి: కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వేలాది ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టి దండుకోగా.. కాంగ్రెస్ హయాంలో అది లక్షలాది ఎకరాలకు చేరిందని విమర్శించారు. హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

"రాత్రికి రాత్రే ప్రైవేటు భూములను 22ఏ జాబితాలో పెట్టి ప్రభుత్వం వేధిస్తోంది. దశాబ్దాలుగా పన్నులు చెల్లిస్తున్న భూములను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారు? ప్రజల వ్యతిరేకతను తప్పించుకోవడం కోసం సీఎం ఇంటిని నిషేధిత జాబితాలో చేర్చారా? ధరణి స్థానంలో వచ్చిన భూభారతి నవ్వులపాలైంది. బీఆర్ఎస్ 10శాతం కమీషన్ తీసుకుంటే.. కాంగ్రెస్ 30 శాతం తీసుకుంటోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఓపెన్ భూములను అమ్మాలని చూస్తున్నారు. ప్రైవేటు భూముల్లో 50శాతం కమీషన్ అడుగుతున్నారు. ప్రభుత్వ భూముల్ని ఎందుకు అమ్ముతున్నారో సమాధానం చెప్పాలి. రియల్ ఎస్టేట్ కంపెనీలను బెదిరించి వాటాలు తీసుకుంటున్నారు. భాజపా అధికారంలోకి వచ్చాక ఈ భూములపై మళ్లీ పరిశీలన చేస్తాం. ఎమ్మెల్యేకు ఇష్టంలేకపోతే ఆ భూమి 22ఏలోకి వెళ్లిపోతుంది. ఈ భూముల విషయంలో భాజపా లీగల్ సెల్ ప్రజలకు సహాయం అందిస్తోంది. ప్రాముఖ్యతను బట్టి ముఖ్యమంత్రికి విదేశీ పర్యటనలకు అనుమతులు ఇస్తారు. విదేశీ పర్యటనలపై కాంగ్రెస్ హయాంలో ఉన్న నిబంధనలే ఇప్పుడూ ఉన్నాయి" అని కిషన్ రెడ్డి అన్నారు.

## నేను కూడా ఒక పాలిటెక్నిక్ విద్యార్థినే..

మొదటిపేజీ తరువాయి

ఆ చదువుల ప్రాముఖ్యత, విద్యార్థుల కష్టాలు నాకు బాగా తెలుసు. రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్యాసంస్థలకు 7 దశాబ్దాల సుదీర్ఘమైన, ఘనమైన చరిత్ర ఉంది. ఎందరో నిరుపేద విద్యార్థులు ఈ చదువుల ద్వారానే దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారన్నారు. జుఇవషెబ్అజవ దీత్షుఅష్ట్ర

రాష్ట్రంలోని 59 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో చదువుతున్న వారిలో 95 శాతం మంది నిరుపేద విద్యార్థులేనని.. నామమాత్రపు ఫీజులు కట్టి, నాణ్యమైన ఇంజనీరింగ్ స్థాయి విద్యను డిప్లొమాలోనే వాళ్లు నేర్చుకుంటున్నారు. పాలిటెక్నిక్‌ను ఐటీఐలో కలపడం వల్ల అది తన స్టేటస్ కోల్పోతుందన్నారు హరీశ్ రావు. ఇప్పుడున్న విధానం ప్రకారం పాలిటెక్నిక్ పూర్తవగానే ఇంజనీరింగ్ సెకండియర్‌లో నేరుగా అడ్మిషన్ పొందే అవకాశం ఉంది. ఐటీఐలతో కలిపితే మళ్లీ ఇంటర్మీడియట్ చదివితే తప్ప ఇంజనీరింగ్ సీటు రాని దుస్థితి వస్తుందని విద్యార్థులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఇంతటి పటిష్టమైన విద్యావ్యవస్థను తెలంగాణ విద్యాచట్టం పరిధి నుంచి తొలగించి, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి మార్చడం దారుణం. దీనివల్ల నిరుపేద విద్యార్థులు పాలిటెక్నిక్ చదువులకు దూరమై, వ్యవస్థ పూర్తిగా పతనమవుతుందని తెలిపారు. +వశీస్త్రత్షుజూష్ట్రఅష్ =వటవతీవఅష్వ

భవిష్యత్తు గురించి అయోమయంలో విద్యార్థులు..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇన్నాళ్లవుతున్నా నేటికి విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి లేడు. ఆ శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా చూస్తున్నా.. విద్యార్థుల సమస్యలను పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. విద్యార్థులు, మేధావులతో ఎలాంటి ముందస్తు అభిప్రాయ సేకరణ చేపట్టకుండా, కనీస విధివిధానాలు కూడా బహిర్గతం చేయకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం వల్ల విద్యార్థులు తమ భవిష్యత్తు గురించి అయోమయంలో పడ్డారు. రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించిన.. పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖలోకి విలీనం చేసే బిల్లును ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## దౌత్యనీతి అంటే టీ20లే కాదు..

మొదటిపేజీ తరువాయి

అదే సమయంలో టీ20 మాదిరి.. మీడియాకు స్వల్పకాలిక పరిణామాలను అందించాల్సిన అవసరం ఉంది. అయితే, వాస్తవ ప్రపంచంలో టెస్ట్ మ్యాచ్‌లూ ఉంటాయి. వాటి ఫలితాలు తక్కువ సమయంలో తేలిపోయేవి కావు. పశ్చిమాసియా యుద్ధం ఒక టీ20 మ్యాచ్‌లా ఉంటుందని అంతా భావించారు. కానీ అది ఏకంగా టెస్ట్ సిరీస్, అంతకంటే ఎక్కువ కాలం సాగే ప్రక్రియగా మారింది" అని పేర్కొన్నారు.

భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా గొలుసు సమస్యలు, మార్కెట్ అంతరాయాలతో కూడిన నేటి అనిశ్చిత ప్రపంచంలో వ్యాపార సంస్థలు, ప్రభుత్వాల కోసం జైశంకర్ నాలుగు సూత్రాలను సూచించారు.

అంతరాయాల నుంచి తమను తాము కాపాడుకోవడం వ్యాపార సంస్థలు, ప్రభుత్వాల ప్రాధాన్య అంశంగా ఉండాలని చెప్పారు. 'డి-రిస్కింగ్' తన అతి పెద్ద మంత్రమని పేర్కొన్నారు.

ఎక్కువ మంది భాగస్వాములు, అధిక సంఖ్యలో సరఫరా వనరులపై ఆధారపడాలని సూచించారు. ఎన్ని ఎక్కువ ఆప్షన్లు ఉంటే అంత సురక్షితంగా ఉంటారని తెలిపారు.

ప్రపంచ మార్కెట్లు తరచూ భౌగోళిక రాజకీయాల వల్ల ప్రభావితమవుతాయనే విషయాన్ని అంగీకరించాలన్నారు. ఇంధనం, ఎరువులు, రవాణా వంటివి దీనికి ఉదాహరణలని తెలిపారు.

అంతరాయాలు ఎప్పుడైనా కలగవచ్చని అంచనా వేసి.. ముందుగానే ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. వైవిధ్యం పాటించి, పెట్టుబడులకు భద్రత కల్పించుకోవాలని చెప్పారు.

## సీఎం యోగి సహా 52మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు..!

మొదటిపేజీ తరువాయి

వచ్చే ఏడాది ఉత్తర్‌ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కీలక నేతల భద్రతపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 52 మంది రాజకీయ నాయకులకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు సమకూర్చినట్లు సమాచారం. ఈ జాబితాలో సీఎం యోగి ఆదిత్యనాథ్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, బీఎస్పీ అధినేత్రి మాయావతి సహా పలువురు నేతలు ఉన్నట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.

ఒక్కో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధర రూ. 10 లక్షలు ఉంటుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. వీటిని పొందిన నేతల లిస్టులో 11 మంది రాష్ట్ర మంత్రులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని మరో 98 మంది నేతలు, ప్రముఖ వ్యక్తులకు వివిధ స్థాయుల్లో భద్రత కల్పించనున్నట్లు తెలిపాయి. మరోవైపు ఎన్నికల సన్నాహాల్లో భాగంగా వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితిని, అభ్యర్థుల అవకాశాలను అంచనా వేయడానికి భాజపా (దీజీూ) సర్వేలు నిర్వహిస్తోంది.

## డీఎస్సీలో అవకతవకలు జరగలేదు..

మొదటిపేజీ తరువాయి

"మెగా డీఎస్సీ ద్వారా మేం ఉద్యోగాలిస్తే.. 350 పిటిషన్లు వేశారు. ఎక్కడ నాకు పేరు వస్తుందోనన్న అసూయతో కుట్రలు చేశారు. దుష్ప్రచారాలు చేసి అడ్డుకోవాలని ప్రయత్నించారు. డీఎస్సీలో అవకతవకలు జరగలేదు. జరగనివ్వను. మెరిట్‌పైనే పోస్టులు ఇచ్చిన సంప్రదాయం మాది.

మంచి పనులు చేయాలంటే రాజకీయాల్లోనూ ప్రక్షాళన అవసరం. ఎన్నికల్లో డబ్బు ప్రభావం లేకుండా చేయాలి. ఐదేళ్ల పాటు గొడ్డలి పార్టీ అరాచకాలను అందరూ చూశారు. విధ్వంసం, నేరాలు-ఘోరాలు నమ్ముకొని పనిచేసింది. నకిలీ మద్యం వల్ల 30వేల మంది చనిపోయిన పరిస్థితి. లక్షలాది మంది అనారోగ్యం బారినపడ్డారు. కలుషిత మద్యంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు" అని సీఎం మండిపడ్డారు.

## ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఓట్లడిగే ప్రసక్తే లేదు:

మొదటిపేజీ తరువాయి

నిజామాబాద్: నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి.. ఆ పేరుతో ఓట్లు అడిగే ప్రసక్తే లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో పర్యటించిన మంత్రి.. నగరంలో హౌసింగ్ టవర్ నిర్మాణ పనులను పరిశీలించారు. పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. గృహ ప్రవేశం చేసిన మహిళలకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు చెప్పారు. నిర్మాణ దశలో ఉన్న ఇళ్ల పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కొత్త టెక్నాలజీతో ఇందిరమ్మ మోడల్ టవర్స్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు.

## అక్రమ ఆయుధాల ముఠాపై దాడి.. అంతర్రాష్ట్ర నేరస్థుడి అరెస్టు




హైదరాబాద్: మల్కాజిగిరిలో అక్రమ ఆయుధాల ముఠాపై దాడులు నిర్వహించినట్లు సీపీ సుమతి తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఒక అంతర్రాష్ట్ర నేరస్థుడిని పట్టుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు వివరాలు వెల్లడించారు. "నిందితులు తక్కువ ధరకు బిహార్ నుంచి ఆయుధాలు కొనుగోలు చేసి హైదరాబాద్‌లో ఎక్కువ ధరకు విక్రయించేందుకు ప్రణాళికను రచించారు. బొల్లారం పోలీసులతో కలిసి ఎస్‌వోటీ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాం. ఉత్తరప్రదేశ్‌లోని గాజీపూర్ జిల్లా దయాల్‌పూర్‌కు చెందిన పర్బన్స్ కుమార్ అదుపులోకి తీసుకున్నాం. అతడు ప్రస్తుతం పటాన్‌చెరులోని బిహార్ బస్తీలో నివాసం ఉంటున్నాడు.

నిందితుడి వద్ద నుంచి రెండు 9 ఎంఎం పిస్టల్స్, 17 లైవ్ రౌండ్లు, 3 మ్యాగజైన్లు, డబుల్ బ్యారెల్ తపంచా, 2 లైవ్ రౌండ్లు స్వాధీనం చేసుకున్నాం. డ్రై గంజాయి, గంజాయి చాక్లెట్ల విక్రయ కేసులోనూ గతంలోనూ ఇతడు అరెస్ట్ అయ్యాడు. 2024లో చర్లపల్లి పోలీసులు పర్బన్స్ కుమార్‌పై ఎన్‌డీపీఎస్ కేసు నమోదు చేశారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో అక్రమ ఆయుధాల వ్యాపారంలోకి ప్రవేశించినట్లు దర్యాప్తులో తేలింది. అక్రమంగా తుపాకులు కలిగి ఉండటం తీవ్రమైన నేరం" అని సీపీ సుమతి పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరిని గౌరవిద్దాం, సంతోషంగా బ్రతుకుదాం,

**•రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 22, 2026:**

సమాజంలో తోటి వారిని గౌరవించుకుంటూ సంతోషంగా బ్రతకాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక అన్నారు. శనివారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ – కమ్ – జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభ కార్యక్రమానికి మంచిర్యాల కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఎ.వీరయ్య, శారదా దేవి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల జిల్లా రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్, మందమర్రి కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ – కమ్ – జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇంచార్జ్ జడ్జ్ కె.నిరోష, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య లతో కలిసి హాజరై గౌరవ వందనం స్వీకరించి మొక్కలు నాటిన అనంతరం 3 మతాల పెద్దల సమక్షంలో కోర్టు భవనాన్ని ప్రారంభించారు.



ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్టు భవనాన్ని ప్రారంభించే కార్యక్రమాన్ని పండుగలా జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పక్కవారిని గౌరవించాలని, సమాజంలో గొడవలకు, కేసుల నమోదుకు మనలోని అహం ప్రధాన కారణమని, ప్రతి ఒక్కరు ఒక్క క్షణం ప్రశాంతంగా ఆలోచిస్తే ఎలాంటి గొడవలకు అవకాశం ఉండదని తెలిపారు. మన ధర్మాలు, గ్రంధాల ప్రకారం ప్రజలలో శాంతి లేకపోవడమే శాంతి భద్రతల విఘాతానికి ప్రధాన కారణమని, ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని తెలిపారు. న్యాయస్థానాలలో కేసులలో వాయిదా కాలాన్ని తగ్గించి త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రజలు చిన్న చిన్న విషయాలను పట్టించుకోకుండా అందరితో స్నేహభావంతో మెలగాలని, చైతన్యవంతంగా, శక్తివంతంగా, ఆనందంగా బ్రతకాలని తెలిపారు.



సింగరేణి కార్మికుల గురించి మాట్లాడుతూ చీకటిలో భూమి పొరల్లో చెమటోడ్చి కష్టపడి దేశానికి వెలుగులు నింపుతున్నారని, వారి శ్రమ గుర్తించదగినదని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జిల్లాలోని మందమర్రి, బెల్లంపల్లి పట్టణాలలో కోర్టు భవనాలను ప్రారంభించడం ద్వారా కేసుల పరిష్కారం మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. జిల్లాలో అవసరమైన న్యాయస్థానాలు, న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ ప్లీడర్లు, అందుబాటులో ఉన్నారని, కేసుల పరిష్కారంలో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

అంతకుముందు మందమర్రి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో న్యాయస్థానాల అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యను నిరసిస్తూ ఎల్కతుర్తిలో భారీ ర్యాలీ

**•ఉపాధ్యాయులకు ప్రత్యేక రక్షణ చట్టం కావాలి: ట్రస్మా అధ్యక్షుడు ఎన్. సుదీర్**

**ఎల్కతుర్తి, ఆగస్టు 22 (జనసముద్రం)**

నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలోని నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్, డైరెక్టర్ రూపారెడ్డి హత్యను నిరసిస్తూ ఎల్కతుర్తి మండల కేంద్రంలో శనివారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు శాంతియుతంగా ర్యాలీ చేపట్టి రూపారెడ్డి మృతికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల ట్రస్మా అధ్యక్షుడు ఎన్. సుదీర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టే




క్రమంలో ఉపాధ్యాయులు సూచనలు, మందలింపులు చేయాల్సి వస్తుందని, వాటిని నేరపూరిత చర్యలుగా పరిగణించకుండా చట్టపరమైనరక్షణకల్పించాలనికోరారు. ఉపాధ్యాయులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా విధులు నిర్వహించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యార్థుల ప్రవర్తన, సెల్‌ఫోన్ వినియోగం, నగదు వినియోగం తదితర అంశాలపై తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. పాఠశాల సమయం అనంతరం పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు బాధ్యత




వహించాలన్నారు. విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, నైతిక విలువలు, క్రమశిక్షణపై క్రమం తప్పకుండా అవగాహన కల్పించాలని, పాఠశాలల్లో కౌన్సెలింగ్ తరగతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు రక్షణ, విద్యార్థులకు క్రమశిక్షణ కల్పించినప్పుడే విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని సుదీర్ పేర్కొన్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయుల భద్రత అంశంపై తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఎస్.ఐ.ఆర్, ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 22, 2026:**

జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్, మంచిర్యాల మండలాల తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించి ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ



ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గుర్తించిన అనామోలీస్ ను పరిశీలించి, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను చేపట్టాలని, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న ధ్రువపత్రాల సంబంధిత దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసి నిర్ణీత సమయంలోగా జారీ చేయాలని తెలిపారు. సాదా బైనామా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులను అనుసరించి పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్ వ్యవహారాలను త్వరితగతిన పరిష్కరించి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ఎస్ఐఆర్ ప్రక్రియతో పాటు రెవెన్యూ సంబంధిత పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసిల్దార్లు, సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో దేశవ్యాప్తంగా ఎనిమిది ప్రెస్ క్లబ్‌ల ప్రతినిధులతో ఏర్పాటైన ‘ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్’ను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు లాంఛనంగా ప్రారంభించారు.

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 22 బ్యూరో చీఫ్**

ప్రజాస్వామ్య మనుగడకు పాలకులను ప్రశ్నించే పత్రికా స్వేచ్ఛ అత్యంత కీలకమని, విమర్శలను స్వీకరించే ధైర్యం ప్రభుత్వాలకు ఉండాలని ఆయన అన్నారు.

భారత స్వాతంత్ర్యోద్యమం నుంచి నేటి వరకు ప్రజా చైతన్యంలో జర్నలిజం కీలక పాత్ర పోషించిందని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, లోకమాన్య తిలక్ వంటి మహనీయులు పత్రికలను సామాజిక, రాజకీయ మార్పుకు సాధనాలుగా మలిచారని పేర్కొన్నారు.

“ఈ కాలంలో సమాచార కొరత లేదు.. నమ్మకం కొరత ఉంది” అని ఆయన అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాయిస్ క్లోనింగ్ వంటి సాంకేతికతలతో తప్పుడు సమాచారం వేగంగా వ్యాప్తి చెందుతున్న సమయంలో జర్నలిస్టుకు అత్యంత విలువైన ఆస్తి విశ్వసనీయత అని స్పష్టం చేశారు.



ముఖ్యంగా జిల్లా, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ ప్రభుత్వానికి ‘అత్యుత్తమ ముందస్తు హెచ్చరిక వ్యవస్థ’గా పనిచేస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. జర్నలిస్టుల భద్రత, గౌరవం, ఉద్యోగ పరిస్థితులు, సంక్షేమం, వృత్తిపరమైన ప్రమాణాల పరిరక్షణకు ఫెడరేషన్ ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

అధికారంలో ఉన్నవారిని ప్రశ్నిస్తూ, అదే సమయంలో తమ వృత్తి ప్రమాణాలను కూడా కాపాడుకోవాలని జర్నలిస్టులకు ఆయన పిలుపునిచ్చారు. పాలకులను జవాబుదారీగా ఉంచడంతో పాటు, జర్నలిస్టులు తమను తాము



వృత్తి ప్రమాణాలకు జవాబుదారీగా ఉంచుకోవాలని అన్నారు.

తెలంగాణ గడ్డ స్వభావంలోనే స్వేచ్ఛగా మాట్లాడే, ప్రశ్నించే సంప్రదాయం ఉందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తమతో విభేదించే గొంతుకలను వినే ధైర్యం ప్రజా జీవితంలో ఉన్నవారికి ఉండాలని అన్నారు.

ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు బలమైన వేదికగా ఎదగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. ప్రెస్‌అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# నన్ను, నా కుటుంబాన్ని టార్గెట్ చేశారు.. మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్: టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ మరో లేఖ రాశారు. తనను, తన కుటుంబాన్ని కొందరు లక్ష్యంగా చేసుకున్నారన్నారు. తనను లక్ష్యంగా చేసుకొని అవమానకరంగా వ్యాఖ్యలు చేస్తున్న వారి వెనుక ఉన్న వ్యక్తుల్ని గుర్తించి చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవిని కోరారు. కమిటీ నోటీసుకు ఇప్పటికే వివరణ ఇచ్చానని, అయినా పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నేతలు బహిరంగంగా అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ కొనసాగుతున్న సమయంలోనే తనపై బహిరంగంగా విమర్శలు చేయడం సరికాదని, దీన్ని కమిటీ పరిశీలించాలని కోరారు.

కుమార్తె మాటల్ని సురేఖ ఖండించాలి: మల్లు రవి

మరోవైపు, మంత్రి సురేఖ లేఖ రాయడానికి ముందు ఈ వ్యవహారంపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి స్పందించారు. సురేఖ ఇచ్చిన వివరణపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. కుమార్తె వ్యాఖ్యలను ఒక మంత్రిగా ఆమె ఖండించాలని సూచించారు. సహజ న్యాయ సూత్రాల ప్రకారం తనకు సంబంధం లేదని సురేఖ చెబుతున్నారన్నారు. సురేఖ వివరణపై ఎప్పుడు చర్యలు తీసుకుంటామో

# పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్ 22 ఆగస్టు**

శ్రావణమాసం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కుషాయిగూడ డిపో నుండి వివాహాది శుభకార్యములకు విహార యాత్రలకు అద్దె ప్రాతిపదికన తక్కువ ధరలలో బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు డిపో మేనేజర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే రాష్ట్రంలోని మరియు ఇతర రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఉత్తర ప్రదేశ్, గోవా, మధ్యప్రదేశ్,మహారాష్ట్ర రాష్ట్రాల్లో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలకు, విహారయాత్రలకు కూడా ప్రత్యేక బస్సులు నడపబడుతున్నవని తెలియజేశారు. కనీసం 30 మంది ప్రయాణికులు ఉన్నట్లయితే వారు కోరుకున్న చోటకి బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. అంతేకాకుండా కుషాయిగూడ డిపో నుండి అంతర్రాష్ట్ర సర్వీసులకు రిటర్న్ జర్నీ టికెట్ బుక్ చేసుకుంటే వారికి టికెట్ చార్జీలో10% రాయితీ ఇస్తున్నట్లు



తెలియజేశారు తిరుపతి, గుంటూరు, అమలాపురం, కందుకూరు,విజయవాడ లకు ఈ బస్సులు నడుపుతున్నామన్నారు. బస్సుల బుకింగ్ కై 9959226145,9493210071 సంప్రదించవచ్చున్నారు

# వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన

**•డా: సలువాజీ శ్రీధర్**

**•కు పలువురు సన్మానం శు భాకాంక్షలు**

**జన సముద్రం జగిత్యాల జిల్లా ఆగస్టు 22 :**

అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది జగిత్యాల జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో నూతనంగా డా: సలువాజీ శ్రీధర్ బాధ్యతలు చేపట్టారు.

తెలంగాణ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్వీస్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. సలువాజీ శ్రీధర్ నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణిస్తూ జగిత్యాల జిల్లా పశు సంవర్ధక శాఖ అభివృద్ధికి విశేషంగా కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. అసోసియేషన్ తరపున జిల్లా అధ్యక్షురాలు డా:



మనీషా పటేల్ కొమ్మెర, రాష్ట్ర వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డా: బద్దం రాజేందర్ రెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ డా: గొల్లె అశోక్ జాయింట్ సెక్రటరీ డా. సైండ్ల రాకేష్ వివిధ మండలాలకు చెందిన వైద్యులు డా: సి.హెచ్. సంతోష్ కుమార్ డా: జి. నరేష్ శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. డా: సలువాజీ శ్రీధర్ నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణిస్తూ జగిత్యాల జిల్లా పశు సంవర్ధక శాఖ అభివృద్ధికి విశేషంగా కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

# పాత ఫోన్ మార్పిడి పేరుతో సైబర్ మోసాలకు బాటలు

**సోషల్ మీడియా సైదయ్య**

**జన సముద్రం న్యూస్ । నాంపల్లి । నల్లగొండ ఆగస్టు 22**

పాత మొబైల్ ఫోన్ ఇస్తే మంచి బహుమతి ఇస్తామంటూ కొందరు వ్యక్తులు గ్రామాలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను ఆకర్షిస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా కీప్యాడ్ ఫోన్‌కు ఒక బహుమతి ఆండ్రాయిడ్ ఫోన్‌కు మరింత విలువైన గిఫ్ట్ ఇస్తామని చెప్పి పాత ఫోన్లను తీసుకుంటున్నట్లు సమాచారం.ఫోన్ తీసుకునే సమయంలో అందులో ఉన్న ఫోటోలు వీడియోలు కాంటాక్టులు వ్యక్తిగత సమాచారం బ్యాంకింగ్ వివరాలకు సంబంధించిన డేటాను పూర్తిగా తొలగించకపోతే అది ఇతరుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. మన చేతులతోనే మన వ్యక్తిగత డేటాను మూడో వ్యక్తికిఅప్పగించినట్లవుతుంది ఆ డేటా సైబర్ నేరగాళ్ల చేతుల్లో పడితే మోసాలు నకిలీ ఖాతాలు బ్లాక్‌మెయిల్ ఆర్థిక నష్టాలు వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది.అందుకే పాత ఫోన్‌ను ఎవరికి ఇచ్చే ముందు ఫోన్‌లోని ముఖ్యమైన డేటాను సురక్షితంగా బ్యాకప్ చేసుకుని అన్ని ఖాతాలను లాగ్‌అవుట్ చేసి ఫ్యాక్టరీ రీసెట్ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. తెలియని వ్యక్తులు ఇచ్చే బహుమతుల ఆశకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని అనుమానాస్పదంగా ఫోన్ సేకరించే వ్యక్తుల వివరాలనుపోలీసులకుతెలియజేయాలనిసూచిస్తున్నారు .బహుమతి కంటే మన వ్యక్తిగత డేటా విలువైనది పాత ఫోన్ ఇచ్చే ముందు ఒకసారి ఆలోచించండి

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత,




**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 22:**

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్టు భీమారం ఎస్సై ఏ. రాజేందర్ తెలిపారు, భీమారం ఎస్సై ఏ. రాజేందర్, మాట్లాడుతూ కాజిపల్లి గ్రామ శివారులో



పోలీస్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఇసుక తీసుకొని వెళ్తున్న ట్రాక్టర్ను ఆపి పత్రాలు పరిశీలించగా ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి పత్రాలు లేనందున, ట్రాక్టర్ డ్రైవర్/యజమాని విచారించగా తనది బూరుగుపల్లి గ్రామమని, తన పేరు భూక్య చంద్రశేఖర్ అని తెలియజేశారని, కాబట్టి చట్ట ప్రకారం కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను సీజ్ చేసినట్టు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, ఇసుక మట్టి తదితర ఖనిజాలను రవాణా చేసే ముందు సంబంధిత శాఖల నుండి అనుమతులు పొందాలని, అన్నారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు.. జీవో 97ను రద్దు చేయాలి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**

**అశ్వాపురం, ఆగస్టు 22 (జనసముద్రం న్యూస్):**

పాలిటెక్నిక్ విద్యను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 97ను వెంటనే రద్దు చేయాలని మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు సూదిరెడ్డి సులక్షణ గోపిరెడ్డి డిమాండ్ చేశారు. అశ్వాపురంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్య పేద, మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించే కీలకమైన విద్యా వ్యవస్థ అని అన్నారు. జీవో 97 అమలుతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 75 వేల మంది



విద్యార్థుల భవిష్యత్తుపై అనిశ్చితి ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం జీవో 97పై పునరాలోచించాలని, నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు విద్యార్థుల తరఫున పోరాటం కొనసాగిస్తామని సులక్షణ గోపిరెడ్డి స్పష్టం చేశారు.

# దొంగతనాలకు పాల్పడిన నిందితులు అరెస్ట్ కేసులు నమోదు రిమాండ్ కు తరలింపు

**జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ వివరాల వెల్లడి**

**జన సముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా ఆగస్టు 22 :**
జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ సారంగాపూర్ ఎస్సై గీత జగిత్యాల రూరల్ మండల్ ఎస్సై ఉమసాగర్ కలసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిస్తూ తేదీ 18 ఆగస్టు 26 రోజున రాత్రి 10:30 గంటల సమయంలో సారంగాపూర్ మండల్ అర్పపల్లి గ్రామంలో ఇంటి తాళం పగలగొట్టి ఇంటిలోని బీరువాలో గల తులం బంగారం చైను దొంగతనం చేసుకుని వచ్చిన స్కూటీని అక్కడే వదిలి పారిపోయినారనే ఫిర్యాదుపైన సారంగాపూర్ పోలీస్ స్టేషన్ లో 109/2026, 331(4) 305 కేసు నమోదు కాగా ఎస్సై గీత ఇన్వెస్టిగేషన్ చేస్తుండగా శనివారం 21 ఆగస్టు రోజున సాయంత్రం 6.00 గంటల సమయంలో సారంగాపూర్ పోలీస్ గ్రామాల పెట్రోలింగ్




చేస్తుండగా రెచపల్లి ఎక్స్ రోడ్డు వద్ద బైక్ పై ఉన్నటువంటి ఇద్దరు వ్యక్తులు పోలీసు వారిని చూసి పారిపోతూ ఉండగా సారంగాపూర్ పోలీసు వారిని పట్టుకుని విచారించగా వారి పేర్లు 1) ఏ1 ఎనగందుల పవన్ చంద్ గుల్లపేట జగిత్యాల రూరల్ మండల్ వేములవాడలో నివాసం ఉంటున్నాడు. 2) ఏ2 ఇంజనపల్లి జగదీశ్వర్ ఎండపల్లి మండల్ 3) ఏ3 అహ్మద్ హుస్సేన్ కరీంనగర్ 4) ఏ4 కూకట్ల సతీష్ ర్యాకల్దేవిపల్లి ఎలిగేడు మండల్ పెద్దపల్లి డిస్ట్ 5) ఏ5 పాంచాలి సందీప్ హన్మన్వాడ జగిత్యాల 18 వ తేది రాత్రి



11 గం: సమయంలో అర్పపల్లి గ్రామంలోని ఒక ఇంటి తాళం పగలగొట్టి అందులో నుండి 350 రూపాయలు ఒక మూడు చైన్లను దొంగతనం చేసినారని అప్పుడే ఇంటి ఓనర్ వాళ్ళు రాగా వాళ్లు దొంగతనం చేసి వెంట తెచ్చుకున్న డియో బండిని అక్కడే వదిలేసి పారిపోయినారని అంతే కాక వారు బోయినపల్లి కొడిమ్యాల కోనరావుపేట జగిత్యాల రూరల్ నిజామాబాద్ మండలాలలో పలు దొంగతనాలు చేశారని తెలిపారు. అనంతరం నిందితులను రిమాండ్ కు తరలించమని సీఐ తెలిపారు.

# 50 ఏళ్ళు నిండిన చేనేత కార్మికులకు ఫించన్ ఇవ్వాలి ..

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
చేనేత వృత్తినే నమ్ముకుని చిన్ననాటి నుంచి మగ్గం నేస్తూ జీవనం సాగిస్తున్న చేనేత కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన వెంటనే వృద్ధాప్య పింఛన్ అందించాలని చేనేత సహకార సంఘం ఆమనగల్లు అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, మరి చేనేత సహకార సంఘం సభ్యులు. ప్రభుత్వాన్ని కోరారు. చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పింఛన్ పథకంలో ఉన్న నిబంధనలను సడలించి, అర్హులైన ప్రతి కార్మికుడికి పింఛన్ అందించాలని విజ్ఞప్తి చేశారు.
చేనేత కార్మికులు చాలామంది చిన్న వయసులోనే, సుమారు 12 సంవత్సరాల నుంచే మగ్గం నేస్తూ వృత్తిలో కొనసాగుతున్నారని తెలిపారు. ఏళ్ల తరబడి మగ్గంపై కష్టపడి పనిచేయడం వల్ల 50 సంవత్సరాలకే కంటి చూపు మందగించడం, శారీరకంగా బలహీనపడటం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ చేనేత వృత్తినే ఆధారంగా చేసుకుని కుటుంబాలను పోషిస్తున్నారని అన్నారు.
గతంలో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్న సమయంలో గీత కార్మికులు, చేనేత కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్ అందించే విధానం అమలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కొత్త పింఛన్ల



విషయంలో అనేక మంది చేనేత కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.
ప్రస్తుత ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం పింఛన్ పథకాన్ని ప్రవేశపెట్టడం సంతోషకరమని, అయితే చేనేత సహకార సంఘంలో సభ్యుడిగా ఉండాలనే నిబంధన వంటి షరతులను తొలగించాలని కోరారు. సహకార సంఘాల్లో సభ్యత్వం లేకపోయినా మగ్గం నేస్తూ జీవిస్తున్న నిజమైన చేనేత కార్మికులను గుర్తించి వారికి కూడా పింఛన్ అందించాలని విజ్ఞప్తి చేశారు.
జాయింట్ డైరెక్టర్‌ను కలిసిన చేనేత ప్రతినిధులు
ఈ నెల 21న తెలంగాణ రాష్ట్ర చేనేత ప్రతినిధులు చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ ఎన్.వి. రావును కలిసి చేనేత కార్మికుల సమస్యలను వివరించినట్లు తెలిపారు. చేనేత కార్మికులకు చేనేత చేయూత, చేనేత బీమా పథకాలు అందించాలని, ప్రతి చేనేత కుటుంబానికి సంవత్సరానికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు.
చేనేత రంగాన్ని, వేలాది కుటుంబాల జీవనాధారాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత కలిగిన చేనేత కార్మికుడి నుంచి ఎలాంటి అనవసరమైన షరతులు లేకుండా పింఛన్ దరఖాస్తులు స్వీకరించి, వెంటనే పింఛన్ మంజూరు చేయాలని చేనేత ఐక్యవేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, చేనేత సహకార సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.
"చేనేత కార్మికుల సంక్షేమమే లక్ష్యం.. చేనేతను కాపాడితేనే వేలాది కుటుంబాల జీవనాధారం కాపాడినట్లవు తుంది" అని వారు పేర్కొన్నారు

# నవోదయ పాఠశాలలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం బోనాల వేడుకలు

**చింతపల్లి: (జనసముద్రం న్యూస్ ప్రతినిధి)**
చింతపల్లి మండలం కుర్మేడ్ ఓ రోడ్లోని నవోదయ పాఠశాలలో కరస్పాండెంట్ అనంతుల జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతం, బోనాల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, అందంగా అలంకరించిన బోనాలను ఎత్తుకుని కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థినులు బోనాలు ఎత్తుకుని పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బోనాలతో విద్యార్థినుల సందడి, భక్తి పాటలతో



పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ అనంతుల జంగయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని, పండుగల విశిష్టతను



తెలుసుకుని భావితరాలకు అందించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వంశీకృష్ణ, పాండు, వెంకటేష్, సంధ్యారాణి, మాలతి, కావ్య, మమత, స్వప్న, మౌనిక, శ్రావణి తదితరులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయులకు గాయాలు ..

**-తీవ్రంగా గాయపడ్డవారిని అనంతపురం ఆసుపత్రికి తరలింపు.**
**-పోలీసులు దర్యాప్తులో ఈ ప్రమాదానికి కారణం తెలియాలి.**

**కళ్యాణదుర్గం /కుందుర్పి , ఆగస్టు 22 ,జన సముద్రం న్యూస్ :**
నియోజకవర్గ పరిధిలోని కళ్యాణదుర్గం మండలంలోని బోరంపల్లి సోలార్ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు ఉపాధ్యాయులకు గాయాలయ్యాయి. కుందుర్పి మండలం ఎనుములదొడ్డి , పరిసర గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు విధులు ముగించుకుని తుఫాన్ వాహనం ఏపీ 02 టి.సి, 6218 లో అనంతపురం




వైపు వెళ్తుండగా, ఎదురుగా వచ్చిన కర్ణాటక రాష్ట్రానికి చెందిన షిఫ్ట్ డిజైర్ కారు కె ఎ 51 ఎమ్ ఎల్ 3023 . ఢీకొన్నట్లు సంఘటన స్థలంలో వున్న ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారిని స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని అంబులెన్సుల ద్వారా కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన కొందరిని మెరుగైన చికిత్స కోసం అనంతపురానికి తరలించినట్లు సమాచారం. కర్ణాటక కారు డ్రైవర్ అజాగ్రత్తగా వాహనం నడుపుతూ



ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న తుఫాన్ వాహనం కుడి వెనుక భాగాన్ని ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. అయితే ప్రమాదానికి అసలు కారణం పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఈ ఘటన సామాజిక మద్యామాల్లో ఈవార్త పోటోతో హల్చల్ చేస్తోంది. ప్రమాదంపై ఇప్పటివరకు పోలీస్ స్టేషన్‌కు ఎవరూ ఫిర్యాదు చేయలేదని కళ్యాణదుర్గం రూరల్ సీఐ గంగాధర్ తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి, ప్రమాదానికి దారితీసిన కారణాలపై సమగ్ర దర్యాప్తు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

# పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అడ్డా

**- పరకాల నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్**

**- అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందిస్తాం....**

**- గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు అందక అర్హులైన ఎందరో పేదలు ఇబ్బందులు పడ్డారు.**

శనివారం గాంధీభవన్ నుంచి పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత ప్రజలకే అని అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం దాదాపు 88,384 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు.ప్రతి నెల 1832.06 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని అందిస్తున్నామన్నారు. నూతన రేషన్ స్మార్ట్ కార్డుల ద్వారా 18,365 మంది చేరారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత చేరువ చేసేందుకు ప్రజా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందిస్తాం అని,గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు అందక అర్హులైన ఎందరో పేదలు ఇబ్బందులు పడ్డారని అన్నారు.స్మార్ట్ రేషన్ కార్డు కేవలం రేషన్ సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా, అర్హతను బట్టి వివిధ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు పొందేందుకు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల గృహ జ్యోతి కింద పంపిణీ చేస్తున్నాము.500 గ్యాస్ పంపిణీ చేస్తున్నాం. మహిళలకు ఉచిత ప్రయాణం త్వరలో కుట్టుమిషన్ల పంపిణీ బి ఆర్ఎస్ నాయకులు ఎన్ని ఊసరవెల్లి రాజకీయం చేసిన ఎగిరేది పరకాల గడ్డమీద రేవూరి జెండా 10 సంవత్సరాల ప్రభుత్వంలో ఒక రేషన్ కార్డు ఇయ్యకుండా ఏ మొఖం పెట్టుకొని ఓటర్ల దగ్గరికి పోయి ఓట్ల అడుగుతారు నేను ప్రశ్నిస్తున్న? ఇప్పటికైనా కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆలోచించి విమర్శలు మానుకొని ప్రజల గురించి ఆలోచించాలని పత్రికాముఖంగా నేను తెలియజేస్తున్నా.

# ఏక్వయిపల్లిలో 8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత






**కడ్తాల్ న్యూస్ (ఆగస్టు 22)**
ఏక్వయిపల్లి గ్రామంలోని మైసమ్మ ఆలయం సమీపంలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 8 క్వింటాళ్ల పీడీఎస్ రేషన్ బియ్యాన్ని కడ్తాల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏక్వయిపల్లి గ్రామానికి చెందిన జెనిగల మహేష్ గత కొన్ని నెలలుగా రేషన్ లబ్ధిదారుల నుంచి పీడీఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, అమనగల్ వైపు తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు శనివారం మైసమ్మ ఆలయం సమీపంలో వాహనాన్ని తనిఖీ చేసి మహేష్‌ను అదుపులోకి తీసుకున్నారు.
అతని వద్ద నుంచి 18 ప్లాస్టిక్ సంచుల్లో ఉన్న సుమారు 8 క్వింటాళ్ల పీడీఎస్ రేషన్ బియ్యంతో పాటు అశోక్ లేలాండ్ వాహనం నంబర్ టీఎస్-34-టి-7267ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కడ్తాల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సైదిరెడ్డి తెలిపారు.

## పినపాక నియోజకవర్గ

**"అభివృద్ధిలో" మరో మైలురాయి...!!**




**జనసముద్రం న్యూస్ ఆగస్టు 22 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**
పినపాక నియోజకవర్గపరిధిలోని ఆల్లపల్లి నుండి అనిశెట్టిపల్లి వరకు రోడ్డు నిర్మాణాభివృద్ధి పనులకై సుమారు రూ. 30.21 కోట్లుతో ఆయా మండల ప్రజల రవాణా మరియు ప్రయాణ సులభతరముకై శ్రీకారంచుట్టిన పినపాక నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత పినపాక శాసనసభ్యులు
శ్రీ పాయం వెంకటేశ్వర్లు .
తమ ప్రాంత రవాణా అభివృద్ధి కొరకు అధిక నిధులు కేటాయింపజేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే శ్రీ పాయంవెంకటేశ్వర్లు కు ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

**ఆర్థిక అనిశ్చితి, ఉద్యోగాలపై ఆందోళనతో కొనుగోలు దారులు అప్రమత్తత**

దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ఇళ్ల విక్రయాలు తగ్గుముఖం పట్టాయి . ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 91,729 యూనిట్లు విక్రయాలు జరిగాయి. గతేడాది ఇదే కాలంలో నమోదైన 97,674 యూనిట్లతో పోలిస్తే ఇళ్ల విక్రయాలు 6 శాతం మేర తగ్గాయి. ఈ మేరకు హౌసింగ్ బ్రోకరేజ్ విభాగం ప్రోప్‌టైగర్ తన అధ్యయనంలో వెల్లడించింది. హైదరాబాద్, చెన్నైలో మాత్రం ఇందుకు భిన్నంగా ఇళ్లకు డిమాండ్ పెరిగింది.

# ఇళ్ల విక్రయాలు తగ్గాయ్..

# కానీ హైదరాబాద్‌కు డిమాండ్





**ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో దేశవ్యాప్తంగా 6 శాతం మేర తగ్గుదల**

| నగరం | 2023 (ఏప్రిల్-జూన్) యూనిట్లు | 2024 (ఏప్రిల్-జూన్) యూనిట్లు | మార్పు (%) |
|---|---|---|---|
| ముంబయి | 17,386 | 16,203 | -7% |
| ఢిల్లీ | 18,699 | 17,362 | -7% |
| బెంగళూరు | 13,121 | 11,951 | -9% |
| పుణే | 10,302 | 8,117 | -21% |
| కోల్‌కతా | 9,083 | 8,249 | -9% |
| అహ్మదాబాద్ | 4,960 | 3,967 | -20% |
| చెన్నై | 5,283 | 7,183 | +36% |
| హైదరాబాద్ | 11,513 | 13,196 | +15% |
| మొత్తం (8 నగరాలు) | 97,674 | 91,729 | -6% |

**నివేదిక ప్రధాన సూచనలు**

పశ్చిమాసియాలో అనిశ్చితి పరిస్థితుల వల్ల కొనుగోలుదారులు అప్రమత్తత పాటిస్తున్నారు. ఏఐ ప్రభావంతో ఉద్యోగాలు పోవడం ఒక కారణంగా నిలిచింది.

## హైదరాబాద్‌కు డిమాండ్...

హైదరాబాద్‌తో పాటు చెన్నైలో ఇళ్ల విక్రయాలకు డిమాండ్ పెరిగింది. చెన్నైలో గరిష్ఠంగా 36 శాతం డిమాండ్ పెరిగి 5,283 నుంచి 7,183కు ఇళ్ల విక్రయాలు పెరిగాయి. హైదరాబాద్‌లో 15 శాతం వృద్ధితో 11,513 నుంచి 13,196 యూనిట్లు పెరిగాయి.






# యాపిల్‌లో లేఆఫ్‌లు.. 'సిరి'పై ఎఫెక్ట్

ప్రముఖ టెక్ దిగ్గజం యాపిల్ దాదాపు 200 మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించింది. ఈ కోతలు ప్రధానంగా సిరి డిజిటల్ అసిస్టెంట్ , విజన్ ప్రో హెడ్‌సెట్ , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్‌వేర్ విభాగాల్లో జరిగాయి. ఇందులో విజన్ ప్రో హార్డ్‌వేర్ విభాగం నుంచి దాదాపు 100 పోస్టులు, సిరి, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ బృందాల నుంచి మరో 100 పోస్టులను తొలగించినట్లు తెలుస్తోంది. విజన్ ప్రో కోసం గేమింగ్ ఫీచర్లను డెవలప్ చేస్తోన్న విభాగాన్ని కంపెనీ పూర్తిగా మూసివేసింది.

కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగానే ఈ మార్పులు చేస్తున్నట్లు యాపిల్ స్పష్టం చేసింది. అయితే, సంస్థలో కొత్త ఉద్యోగాలను సృష్టించడంతో పాటు.. ఈ లేఆఫ్స్ వల్ల నష్టపోయిన సిబ్బంది సంస్థలోని ఇతర విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొంది. యాపిల్ ప్రస్తుతం సిరి కోసం సరికొత్త ఏఐ ఆధారిత వెర్షన్‌ను డెవలప్ చేస్తోంది. దీనికి సాంకేతిక నైపుణ్యాలు కలిగిన సిబ్బంది అవసరం కావడంతో, ప్రస్తుత బృందంలో మార్పులు చేపట్టింది. అలాగే యాపిల్ డివైజ్‌లలో ఏఐ ఫీచర్లను పర్యవేక్షించే ఇంటెలిజెంట్ సిస్టమ్స్ ఎక్స్‌పీరియన్స్ విభాగంలోనూ మార్పులు జరుగుతున్నట్లు సంస్థ తెలిపింది.

మరోవైపు, విజన్ ప్రో కోసం ఇమ్మెర్సివ్ వీడియోలకు మిలియన్ డాలర్ల ఖర్చవుతోంది. కానీ దీని వినియోగదారుల సంఖ్య పరిమితంగా ఉండటంతో కంపెనీపై ఆర్థిక ఒత్తిడి పెరిగింది. అందుకే ఇకపై సొంతంగా నిర్మించే కంటెంట్‌ను తగ్గించి, ఇతర తయారీ సంస్థలను ప్రోత్సహించాలని యాపిల్ నిర్ణయించింది. విజన్ ప్రో, విజన్‌ఓఎస్ (జఱంఱశీఅూ) డెవలప్‌మెంట్‌ను కొనసాగిస్తూనే, భవిష్యత్తులో 'స్మార్ట్ గ్లాసెస్' (రాఘ్మితీ +శ్రీఖంంవం)పై యాపిల్ మరింత దృష్టి పెట్టనుంది. 2028 చివరి నాటికి కొత్త విజన్ ప్రో మోడల్‌ను తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తోంది.

## ఎల్‌పీజీ పైప్‌లైన్‌కు గ్రీన్‌సిగ్నల్.. తెలంగాణకు అనుసంధానం



దేశంలో ఎల్‌పీజీ సరఫరా వ్యవస్థను కేంద్రం బలోపేతం చేస్తోంది. తాజాగా కొత్త ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ విస్తరణకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. రూ.7 వేల కోట్లతో దాదాపు 1,800 కిలోమీటర్ల మేర కొత్త పైప్‌లైన్‌ను విస్తరించేందుకు ప్రణాళిక వేస్తోంది. ఇందుకు పెట్రోలియం, నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ రాష్ట్రానికి అనుసంధానించనుంది. గేల్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఈ పైప్‌లైన్ నిర్మాణ బాధ్యతలను చేపట్టనుంది.

తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, గోవా రాష్ట్రాల మీదుగా ఈ ప్రాజెక్టును కేంద్రం నిర్మించనుంది. తెలంగాణలోని చర్లపల్లి నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పుర్ (556 కిమీ), ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఝాన్సీ నుంచి ఉత్తరాఖండ్‌లోని సితార్‌గంజ్ (611 కిమీ), మహారాష్ట్రలోని షిక్రాపుర్ నుంచి గోవా, కర్ణాటకలోని హుబ్లీ (633 కిమీ) వరకు ఎల్‌పీజీ పైప్‌లైన్‌లను విస్తరించనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే భారతదేశంలోని ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ 7,700 కిలోమీటర్ల నుంచి 9,500 కిలోమీటర్లకు చేరుతుంది.

ఈ ప్రాజెక్టుతో లాజిస్టిక్స్ ఖర్చులు, ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రమాదాలు తగ్గనున్నాయని కేంద్రం తెలిపింది.

# ఇంటి అప్పు.. వడ్డీ భారం తగ్గాలంటే

సొంతిల్లు ప్రతి ఒక్కరి జీవితంలో ఒక మైలురాయి. అత్యంత సుదీర్ఘమైన ఆర్థిక ప్రయాణం. ఇంటి రుణం తీసుకున్న ప్రతి మధ్యతరగతి కుటుంబం మనసులో మెదిలే అతి పెద్ద ప్రశ్న ఒకటి ఉంటుంది. బ్యాంకు వడ్డీ రేట్లలో మార్పులు వచ్చినప్పుడు లేదా మన చేతికి బోనస్ రూపంలో అదనపు సొమ్ము వచ్చినప్పుడు ప్రతి నెలా చెల్లించే వాయిదాలను తగ్గించుకోవాలా? లేక రుణ కాలపరిమితి తగ్గించుకోవాలా? అనేది.. ఇటీవలి ఆగస్టు 2026 పాలసీ సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తన రెపో రేటును 5.25 శాతంగా కొనసాగిస్తున్న తరుణంలో గృహరుణ గ్రహీతలకు తమ రుణ నిర్మాణాన్ని సమీక్షించుకోవడానికి ఇది సరైన సమయం మనకు ఏ మార్గం గరిష్ఠ లాభాన్ని ఇస్తుందో ఈ ప్రత్యేక కథనంలో లోతుగా విశ్లేషిద్దాం.



**ఈఎంఐ తగ్గిస్తే..**

మీ నెలవారీ బడ్జెట్ కష్టంగా ఉండి, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల వల్ల జీవన వ్యయాలు పెరిగితే, ప్రతి నెలా ఈఎంఐ భారం తగ్గించుకోవడం తాత్కాలికంగా ఉపశమనాన్ని ఇస్తుంది.

ప్రతి నెల ఈఎంఐ తగ్గడం వల్ల మిగిలే సొమ్ము మీ బ్యాంకు ఖాతాలో మిగులు నిధులను పెంచుతుంది. ఈ మిగిలిన సొమ్మును అత్యవసర నిధి కోసం, ఎక్కువ వడ్డీ వసూలు చేసే క్రెడిట్ కార్డు అప్పు తీర్చేందుకు వాడుకోవచ్చు.

ప్రతి నెలా ఈఎంఐ తగ్గించుకుంటే, మీ రుణ కాలపరిమితి పెరిగిపోతుంది. ఇంటి రుణంపై వడ్డీ లెక్కలు మీ మిగిలిన అసలుపై రోజువారీగా లెక్కిస్తారు. కాలపరిమితి పెరిగే కొద్దీ బ్యాంకుకు మీరు చెల్లించే వడ్డీ భారం ఊహించని రీతిలో రూ.లక్షల్లో పెరుగుతుంది. చాలామంది ఈ విధంగా మిగిలిన సొమ్మును పొదుపు చేయకుండా అనవసరపు విలాసాలకు ఖర్చు చేయడం వల్ల మొత్తం రుణం అత్యంత ఖరీదైనదిగా మారుతుంది.

**కాలపరిమితి తగ్గితే..**

వడ్డీ రేట్లు తగ్గినప్పుడల్లా, మీ చేతికి అదనపు నగదు వచ్చినప్పుడల్లా ఈఎంఐని అలాగే కొనసాగిస్తూ, కాల పరిమితి తగ్గించుకోవడం అత్యంత లాభదాయకమైన వ్యూహం. వడ్డీ రేట్లలో స్వల్ప తగ్గింపు వచ్చినప్పుడు మీరు పాత ఈఎంఐనే చెల్లిస్తూ ఉంటే, అది మీ అసలును తగ్గిస్తుంది. దీనివల్ల రుణం తొందరగా తీరుతుంది.

ఉదాహరణకు మీరు రూ.50లక్షల రుణం తీసుకున్నారనుకుందాం.. కాలపరిమితి 20 ఏళ్లు. వడ్డీ రేట్లు తగ్గినప్పుడు లేదా మీ చేతికి బోనస్ రూపంలో కొంత సొమ్ము వచ్చినప్పుడు, మీరు ప్రతి ఏటా కనీసం ఒక అదనపు ఈఎంఐని చెల్లిస్తుంటే.. మీ రుణ పరిమితి 4-5 ఏళ్ల ముందే ముగుస్తుంది. అంటే, బ్యాంకుకు చెల్లించాల్సిన దాదాపు రూ.8లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ వడ్డీ పూర్తిగా పొదుపు అయినట్లే. దీనివల్ల మీ సంపద వృథా కాకుండా మీ కుటుంబ భవిష్యత్తుకు ఉపయోగపడుతుంది.

# వ్యక్తిగత రుణం ముందే తీరిస్తే

చేతిలో తగినంత నగదు ఉన్నప్పుడు, తీసుకున్న అప్పును గడువుకు ముందే చెల్లించాలని ఎవరైనా కోరుకుంటారు. ముఖ్యంగా వడ్డీ రేట్లు ఎక్కువగా ఉండే వ్యక్తిగత రుణాల విషయంలో 'ముందస్తు చెల్లింపు' ఆర్థికంగా మంచి నిర్ణయమే. దీనివల్ల వడ్డీ భారం తగ్గడమే కాకుండా, ప్రతినెలా చెల్లించాల్సిన ఈఎంఐల ఒత్తిడి నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుంది.

రుణాన్ని తీర్చగానే క్రెడిట్ స్కోరు ఒక్కసారిగా పెరిగిపోతుందని చాలామంది భావిస్తుంటారు. కానీ, వాస్తవం ఇందుకు భిన్నంగా ఉంటుంది. అప్పు తీర్చడం వల్ల మీ ఆర్థిక పరిస్థితి మెరుగుపడినా, క్రెడిట్ స్కోరుపై దాని ప్రభావం వెంటనే కనిపించకపోవచ్చు.

మీ క్రెడిట్ స్కోరు కేవలం అప్పులు లేకపోవడంపైనే ఆధారపడి ఉండదు. గతంలో మీరు అప్పులు ఎలా చెల్లించారు, ప్రస్తుతం ఎంత అప్పు ఉంది, ఎన్ని ఏళ్లుగా క్రెడిట్ కార్డు వాడుతున్నారు, మీ వద్ద ఎన్ని రకాల రుణాలు ఉన్నాయి వంటి అనేక అంశాలను క్రెడిట్ బ్యూరోలు లెక్కిస్తాయి.

ఒక వ్యక్తిగత రుణాన్ని ముందే తీర్చేసినప్పుడు, మీ క్రెడిట్ చరిత్ర నుంచి ఒక రుణ ఖాతా తగ్గిపోతుంది. తక్కువ క్రెడిట్ చరిత్ర ఉన్నవారికి, ఉన్న ఒక్క అప్పూ తీరిపోతే.. క్రెడిట్ బ్యూరోల వద్ద విశ్లేషించేందుకు తగినంత సమాచారం ఉండదు. దీనివల్ల స్వల్పకాలంలో స్కోరు పెరగకుండా అలాగే ఉండటమో, లేదా కొద్దిగా తగ్గడమో జరగొచ్చు. రుణ సమాచారాన్ని బ్యాంకులు ప్రతి 15 రోజులకు ఒకసారి క్రెడిట్ బ్యూరోలకు నివేదించాలని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) మార్గదర్శకాలు చెబుతున్నాయి. బ్యాంకుల అంతర్గత ప్రక్రియల వల్ల మీ క్రెడిట్ నివేదికలో మార్పులు కనిపించేందుకు కొంత సమయం పట్టొచ్చు.

**తేడాలు గమనించండి..**

రుణాన్ని ముగించే క్రమంలో 'క్లోజ్డ్', 'సెటిల్డ్' అనే రెండు పదాలు చాలా కీలకమైనవి. వీటి మధ్య తేడా తెలియకపోతే భవిష్యత్తులో కొత్త రుణాలు పొందడం కష్టమవుతుంది.

అసలు, వడ్డీ కలిపి బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం బాకీని పైసా వదలకుండా చెల్లిస్తే, ఆ రుణాన్ని 'క్లోజ్డ్'గా పరిగణిస్తారు. ఇది మీ క్రెడిట్ రిపోర్టులో సానుకూలంగా కనిపిస్తుంది.




ఒకవేళ మీరు ఆర్థిక ఇబ్బందుల వల్ల పూర్తి అప్పు కట్టలేక, బ్యాంకుతో రాజీపడి కొంత మొత్తం తగ్గించుకొని, బాకీ చెల్లిస్తే, దానిని 'సెటిల్డ్'గా నమోదు చేస్తారు. అంటే మీరు తీసుకున్న అప్పును పూర్తిగా తిరిగి చెల్లించలేదని దీని అర్థం. ఇలాంటి రిపోర్టు ఉంటే, భవిష్యత్తులో బ్యాంకులు మీకు రుణాలు ఇవ్వడానికి ఇష్టపడకపోవచ్చు.

**ఇవి చూసుకోండి..**

రుణాన్ని పూర్తిగా చెల్లించిన తర్వాత బాధ్యతాయుతమైన రుణగ్రహీతగా మరికొన్ని పనులు చేయాలి..

రుణాన్ని తీర్చి వేసిన వెంటనే బ్యాంకు నుంచి 'నో డ్యూ సర్టిఫికెట్' లేదా 'క్లోజర్ లెటర్' తప్పనిసరిగా తీసుకోవాలి. మీ అప్పు పూర్తయిందని చెప్పేందుకు ఇదే ప్రధాన ఆధారం.

అప్పు చెల్లించిన కొన్ని వారాల తర్వాత మీ క్రెడిట్ నివేదికను తనిఖీ చేయండి. అందులో సదరు రుణ ఖాతా 'క్లోజ్డ్' అని ఉందో లేదో గమనించండి. ఒకవేళ అది ఇంకా 'యాక్టివ్'గా ఉన్నా లేదా పొరపాటున 'సెటిల్డ్' అని కనిపించినా వెంటనే క్రెడిట్ బ్యూరోకు ఫిర్యాదు చేయాలి.

కేవలం స్కోరు పెరుగుతుందన్న ఆశతో, అధిక వడ్డీ భారం మోస్తూ రుణాన్ని కొనసాగించడం సరైనది కాదు. వడ్డీ భారం తగ్గించుకోవడమే మీ మొదటి ప్రాధాన్యం కావాలి.

రుణాన్ని తొందరగా తీరిస్తే, మీపై ఉన్న భారాన్ని తగ్గించి, ఆర్థిక స్వేచ్ఛను ఇస్తుంది. స్కోరులో చిన్నపాటి మార్పులు సహజమే అయినా, దీర్ఘకాలంలో మీరు చూపే క్రమశిక్షణే మీ క్రెడిట్ స్కోరును పెంచుతుంది.

## ఆర్థిక లావాదేవీలకు 14 అంకెల గుర్తింపు

బ్యాంకు ఖాతా తెరిచినా, బీమా పాలసీ తీసుకున్నా, మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేసినా.. ఇలా ప్రతిసారీ కేవైసీ పత్రాలు సమర్పించాల్సిందే. ఇది కొంత విసుగు తెప్పించే విషయమే. ఇప్పుడు దీనికి పరిష్కారంగా కేంద్రం కొత్త 14 అంకెల గుర్తింపు సంఖ్య సీకేవైసీని అందుబాటులోకి తెచ్చింది. మరి, దీని గురించి తెలుసుకుందామా..

గత నెలలో మీరు ఒక బ్యాంకులో ఆధార్, పాన్ కార్డు, చిరునామా ధ్రువీకరణ, ఫొటో ఇచ్చి ఖాతా ప్రారంభించారు.. ఇప్పుడు కొత్తగా ఒక బీమా పాలసీ తీసుకోవాలన్నా, లేదా మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేయాలన్నా ఆ పత్రాలన్నీ ఏజెంటుకో, సంస్థకో ఇవ్వాల్సి వస్తోంది. చివరికి మీ పాత బ్యాంకు ఖాతా క్రియాశీలంగా కొనసాగాలన్నా మళ్లీ రీ-కేవైసీ పేరుతో ఇవే పత్రాలు అడుగుతుంటారు. ఇలా ప్రతిసారీ పత్రాలు సమర్పించే అవస్థలకు ముగింపు పలికే పరిష్కారమే

**ఈ 14 అంకెల సీకేవైసీ.**

భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని సెర్‌సై నిర్వహిస్తున్న కేంద్ర కేవైసీ రికార్డు రిజిస్ట్రీ (సీకేవైసీఆర్) ద్వారా ఏకీకృత విధానాన్ని అమలు చేస్తున్నారు. ఆర్థిక వ్యవస్థలో మోసాలు, అక్రమ నగదు చలామణీ నిరోధక చట్టంలో భాగంగా దీనిని తప్పనిసరి చేశారు. ఆర్థిక సంస్థలతో లావాదేవీలు జరిపే ప్రతి ఒక్కరూ ఈ సీకేవైసీ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది.

**ఎలా పనిచేస్తుంది?**

మీరు ఏదైనా ఆర్థిక సంస్థలో తొలిసారి ఖాతా ప్రారంభించినప్పుడు సమర్పించిన కేవైసీ పత్రాలను పరిశీలించి, వాటిని నేరుగా సెర్సై డిజిటల్‌లో నమోదు చేస్తారు.

ఈ ప్రక్రియ పూర్తికాగానే మీ పేరు మీద జీవితకాలం చెల్లుబాటు అయ్యేలా ఒక 14 అంకెల కేవైసీ ఐడెంటిఫికేషన్ నంబర్ (కేఐఎన్) కేటాయిస్తారు.

# గుండె నిండా అభిమానం, మాటల్లో చెప్పలేనంత ప్రేమ: చిరుకు ప్రముఖుల విషెస్

చిరునవ్వుతో ప్రేక్షకుల్ని గెలిచి.. స్టెప్పులతో థియేటర్లను ఊపేసి.. యాక్షన్‌తో అభిమానుల్లో పూనకాలు తెప్పించిన చిరంజీవి.. తెలుగు సినీ చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక అధ్యాయం రాసుకున్నారు. నేడు ఈ అగ్రకథనాయకుడి పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో సందడి నెలకొంది. ఆయన సినిమా అప్‌డేట్స్, సినీప్రముఖుల విషెస్‌తో నిండిపోయింది. ఇక, అన్నయ్యతో ఉన్న అనుబంధాన్ని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గుర్తుచేసుకున్నారు. అందరికీ ఆయన మెగాస్టార్ అయితే.. తనకు మాత్రం 'ఏకైక హీరో' అని కొనియాడారు.

మెగాస్టార్ చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు. 1978లో తెలుగు చిత్రసీమలో అడుగు పెట్టి అంచలంచెలుగా ఎదిగి ఎనలేని కీర్తి ప్రతిష్ఠలను, ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకుని మెగాస్టార్‌గా నిలిచారు. రక్తనిధి, నేత్ర నిధి ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకుని తన బాధ్యతను నెరవేరుస్తున్నారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని, సినీ ప్రేక్షకులను మరింతగా అలరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. - ఏపీ సీఎం చంద్రబాబు

భారతీయ సినిమాకు, కళారంగానికి మీరు అందిస్తున్న సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో ఆదర్శం. మీరు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను. పుట్టినరోజు శుభాకాంక్షలు చిరంజీవి గారు. - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

మెగాస్టార్‌కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీ అద్భుతమైన ప్రస్థానం, తెలుగు సినిమాకు మీరు అందించిన చిరుసేన సేవ, సమాజ సేవ పట్ల మీకున్న నిబద్ధత తరతరాలకు స్ఫూర్తినిచ్చాయి. మరెన్నో సంవత్సరాలు విజయవంతంగా సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాం. జన్మదిన శుభాకాంక్షలు, చిరంజీవి. - నారా లోకేశ్

హ్యాపీ బర్త్‌డే డియర్ చిరంజీవి! ఎప్పుడూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను: వెంకటేశ్



ఏకైక మెగాస్టార్‌కు జన్మదిన శుభాకాంక్షలు. మా అందరికీ ఆయనే అతిపెద్ద అండ.

మమ్మల్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టి, మాకెంతో స్ఫూర్తినిచ్చారు: అల్లు అర్జున్

ఎవరికి ఏ చిన్న సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది చిరంజీవే. ఆయన పంచే ప్రేమ, బాధ్యత మా అందరికీ స్ఫూర్తి. - అన్నా కొణిదెల

పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్న.. ఎప్పుడూ మీరే నాకు ఆదర్శం. - వరుణ్ తేజ్

చిత్ర పరిశ్రమలో ఏదో సాధించాలనే ఆశతో అడుగుపెట్టే ప్రతి యువకుడి కలను డిజైన్ చేసింది మీరే. వి లవ్ యూ సార్.. హ్యాపీ బర్త్‌డే. - నాని

హ్యాపీ బర్త్‌డే అన్నయ్య: రవితేజ

ప్రతి కొడుకుకి తన తండ్రి ఒక చిరంజీవి (శాశ్వతం). చిరంజీవి అనే పేరు ప్రతి ఇంటిలో భాగమైపోయింది. నా సుప్రీమ్ హీరో చిరంజీవి గారికి జన్మదిన శుభాకాంక్షలు. - సాయిధరమ్ తేజ్

చిన్నప్పుడు ఎవరైనా హీరోయిక్‌గా ఏమైనా చేస్తే.. వెంటనే 'చిరంజీవి అనుకుంటున్నావా?' అనేవారు. హీరో అంటే చిరంజీవే. హ్యాపీ బర్త్‌డే బాస్. ఎప్పటికీ ఇలానే మమ్మల్ని అలరించాలి. - త్రివిక్రమ్

మీరంటే గుండె నిండా అభిమానం, మాటల్లో చెప్పలేనంత ప్రేమ.. లవ్ యూ అన్నయ్య - దర్శకుడు బాబీ

"హ్యాపీ బర్త్‌డే మెగాస్టార్. మీరు ఎప్పటికీ మాలో స్ఫూర్తినింపుతూనే ఉంటారు " - దర్శకుడు వశిష్ఠ

"మన అందరి మెగాస్టార్.. అన్నయ్య చిరంజీవికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు" - దర్శకుడు మెహర్ రమేశ్

చిరంజీవి అంటే.. 90ం కిడ్స్‌కు ఊపు.. జెన్‌జీకి వైబ్!

మెగాస్టార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. ఎప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలి. మరెన్నో గొప్ప విజయాలను సొంతం చేసుకోవాలని కోరుకుంటున్నా. - నారా రోహిత్

చిరంజీవిలా ఇంకొకరు లేరు.. మరొకరు రాబోరు.. భూమి ఒక్కటే, సూర్యుడొక్కడే.. అలానే చిరంజీవి కూడా. - శ్రీకాంత్

చిరంజీవి గారికి జన్మదిన శుభాకాంక్షలు. ఆయన ఎప్పుడూ మాకు స్ఫూర్తిదాయకం. ఆయనపై ఎప్పటికీ ప్రేమ, గౌరవం ఉంటాయి: బాలీవుడ్ నటుడు సునీల్ శెట్టి

## ఒక్క లైక్... 'స్పిరిట్' వివాదంపై దీపికా స్పందనిదే!





ప్రభాస్ హీరోగా సందీప్ వంగా దర్శకత్వంలో రానున్న చిత్రం 'స్పిరిట్' . ఈ సినిమా నుంచి దీపికా పదుకొణె వైదొలగడంపై అప్పట్లో తీవ్ర చర్చ జరిగింది. తాజాగా సందీప్ సోదరుడు ప్రణయ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆమె ప్రాజెక్ట్‌ను నుంచి వెళ్లిపోవడానికి కారణాన్ని పంచుకోవడంతో ఈ విషయం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది.దీపిక ఈ సినిమా నుంచి వైదొలగడానికి కారణాన్ని ప్రణయ్ వివరించారు. తన డేట్స్ సర్దుబాటు చేయడంతో పాటు దీపిక భారీ పారితోషికం అడిగారని చెప్పారు. అలాగే సినిమా లాభాల్లో 10 శాతం వాటా అడిగారని తెలిపారు. ఈ కామెంట్స్ ఒక్క రోజుల్లోనే టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారాయి. తాజాగా దీనిపై ఓ నెటిజన్ పెట్టిన పోస్ట్‌కు దీపిక లైక్ చేసి తన స్పందనను పరోక్షంగా తెలిపారు. "ఒక మహిళ ఇలాంటి డిమాండ్‌లు చేస్తే సహించలేకపోతున్నారు. ఆమె నో చెప్పడం వల్ల ఈగో సమస్యలు వచ్చాయి. ఇది కేవలం పురుషాధిక్య అహంకార సమస్య మాత్రమే" అని ఇన్‌స్టాలో ఒకరు పెట్టిన పోస్ట్‌కు దీపిక లైక్ చేయడం ఇప్పుడు వైరల్ అవుతోంది.హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న 'స్పిరిట్' లో మొదట దీపికను ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్ట్ కోసం దర్శకుడు సందీప్ ఆమెతో ఏడాదిన్నర వర్క్ చేశారు. అయితే ఆ తర్వాత దీపిక స్థానంలోకి త్రిప్తి దిమ్రీని తీసుకున్నారు. ఆ సమయంలో దీపిక ఈ కథను లీక్ చేశారనే ఆరోపణలు కూడా వచ్చాయి.



## 'హాయ్'... దేవసేన

"నన్ను ఒకమ్మాయి వద్దని వెళ్లిపోయిందమ్మా" అంటున్నాడు ఓ యువకుడు. "ఎవరురా నిన్ను వద్దనేది.. ఆమె ఏమయినా మిస్ వరల్డ్ అనుకుంటుందా?" అని తన కొడుకుని అడుగుతుంది తల్లి. మరి ఇంతకీ ఈ అబ్బాయిని కాదన్న ఆ మిస్ వరల్డ్ ఎవరో తెలుసుకోవాలంటే 'హాయ్' సినిమా చూడాల్సిందే. కథానాయిక నయనతార, కవిన్ జంటగా నటించిన చిత్రమిది. విష్ణు తెరకెక్కించారు. ఈ నెల 28న రానుందీ సినిమా. ఈ నేపథ్యంలోనే ప్రచార కార్యక్రమంలో భాగంగా ట్రైలర్‌ను ఇన్‌స్టా వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. "ఊర్లో అందరికీ రకరకాల సమస్యలు ఉన్నాయి. కానీ నువ్వేంటి ఒక అమ్మాయి లవ్ చేయలేదని చచ్చిపోతానంటున్నావ్" అంటూ సాగుతున్న ఈ ట్రైలర్ సినీప్రియుల్లో నవ్వులు పూయిస్తుంది. ఇందులో దేవసేన పాత్రలో కనువిందు చేయనుంది నయన్. రొమాంటిక్ కామెడీ డ్రామాగా తీర్చిదిద్దిన ఈ చిత్రంలో రాధికా శరత్ కుమార్, కె.భాగ్యరాజ్, ప్రభు తదితరులు కీలక పాత్రలు పోషించారు. జీ స్టూడియోస్, ది రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ సంస్థలు నిర్మించాయి.

## ఆరోజు అన్నయ్య దూరమవుతాడేమోనని ఏడ్చాను: పవన్ కల్యాణ్

చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భావోద్వేగ పోస్టు పంచుకున్నారు. పలు ఆసక్తికర విషయాలను ఆయన గుర్తుచేసుకున్నారు."కాలేజీ చదువు కోసం అన్నయ్య ఇంటికి దూరంగా ఉన్నారు. వేసవి సెలవులకు ఆయన ఇంటికి రావడం మాకు ఒక పండగలా ఉండేది. తిరిగి కాలేజీకి వెళ్లేటప్పుడు ఎంతో బాధపడే వాళ్లం. ఆయన మళ్లీ సెలవులకు వచ్చే వరకు ఇంట్లో ఆ సందడి ఉండేది కాదు. నేను స్కూల్లో చదివే రోజుల్లో అన్నయ్య పక్కన నడవడం కూడా నాకు గర్వంగా ఉండేది. ప్రపంచంలోనే గొప్ప వ్యక్తి పక్కన నడుస్తున్నానని భావించే వాడిని. ఆయన హీరో కాకముందే నాకు హీరో. నేను ఆయనకు అభిమానిని. షూటింగ్‌ల కోసం ఇతర దేశాలు వెళ్లినప్పుడు ఎన్నో బహుమతులు తెచ్చేవాడు. ఎప్పుడూ మా సంతోషాన్నే కోరుకుంటాడు" "అన్నయ్యకు పెళ్లి అయినప్పుడు ఎక్కడ మాకు దూరమవుతారేమోనని భయపడి ఒక గదిలో నిశ్శబ్దంగా ఏడ్చాను. అప్పుడు ఆయన వదినను నా దగ్గరకు తీసుకువచ్చి.. 'రా.. ఈరోజు నీకు ఒక పెద్ద మనిషిని పరిచయం చేస్తాను' అన్నారు. నేను ఎందుకు ఏడుస్తున్నానో చూసి వాళ్లిద్దరూ నవ్వుకున్నారు. అప్పటి నుంచి వాళ్లిద్దరూ నాపై చూపిస్తున్న ప్రేమను చెప్పడానికి నాకు పదాలు సరిపోవు. అన్నయ్య ఎన్నోసార్లు షూటింగ్‌లలో గాయపడ్డాడు. చెన్నై వేడి,



ఉక్కపోతలో 18 గంటల కష్టపడి పనిచేసి.. అర్ధరాత్రి నిలబడటానికి కూడా ఓపిక లేని స్థితిలో ఇంటికి వచ్చేవాడు. ఆయన కష్టంపై ఆధారపడి బతుకుతున్నందుకు అప్పుడు చాలా బాధపడేవాడిని. ఎప్పుడూ నన్ను ఒక్కమాట కూడా అనలేదు. నాకు ఆయన మాత్రమే హీరో" అంటూ చిరుకు విషెస్ చెప్పారు.

**కల్యాణ్ బాబూ.. నువ్వు నాక్కూడా స్ఫూర్తిగా నిలిచావు: మెగాస్టార్**

తన సోదరుడు పవన్ కల్యాణ్ పంచుకున్న భావాలపై చిరంజీవి భావోద్వేగంతో స్పందించారు. "ప్రియమైన కల్యాణ్ బాబూ.. నీ మాటలు మన జీవితంలోని అత్యంత విలువైన అధ్యాయాలను మరోసారి గుర్తుకు తెచ్చి భావోద్వేగానికి గురిచేశాయి. నువ్వు ప్రస్తావించిన నా ప్రేమ, త్యాగాలు వాస్తవానికి మీ అన్నయ్యగా అవి నా బాధ్యత, ఆప్యాయతలు. ఇప్పుడు ప్రజల కోసం నువ్వు చూపుతున్న అచంచల ధైర్యం, పట్టుదల, మన భారతదేశం పట్ల నీకున్న ప్రేమను చూస్తుంటే, నాకెంతో గర్వంగా ఉంది. కొన్ని లక్షల మందికి నువ్వో బలంగా, స్ఫూర్తిగా మారావు. నువ్వు నన్ను నీ హీరో అంటావు కానీ, నీ నిజాయతీ, పట్టుదల, నిస్వార్థమైన ప్రయాణం నన్ను కూడా ఎన్నో విధాలుగా స్ఫూర్తిపొందేలా చేశాయి. ఈ అందమైన జ్ఞాపకాల కానుకను ఇచ్చినందుకు ధన్యవాదాలు. కల్యాణ్ బాబూ, నీ ప్రేమ నా జీవితంలో లభించిన గొప్ప ఆశీర్వాదాల్లో ఒకటి. ఎప్పటికీ నిన్ను ప్రేమిస్తూనే ఉంటాను" అని చిరంజీవి స్పందించారు.

## రామోజీ ఫిల్మ్ సిటీలో 'డేవిడ్ రెడ్డి' యాక్షన్



'డేవిడ్ రెడ్డి'గా ప్రేక్షకుల్ని పలకరించనున్నారు కథానాయకుడు మంచు మనోజ్. ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ సినిమాని హనుమా రెడ్డి యక్కంటి తెరకెక్కిస్తున్నారు. భరత్ మోటుకూరి, వెంకట్ రెడ్డి నల్ల గంగుల నిర్మిస్తున్నారు. మరియా ర్యాబోషాప్కా కథానాయిక. ఈ చిత్రం ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. దాదాపు నెల రోజులుగా సాగుతున్న ఈ షెడ్యూల్‌లో భాగంగా బాలీవుడ్ నటి సౌందస్ మౌఫకీర్‌పై ఓ ప్రత్యేక గీతాన్ని తెరకెక్కిస్తున్నారు. దీనికి శ్రష్టి వర్మ నృత్యరీతులు అందిస్తున్నారు. అలాగే మరోవైపు మనోజ్, సముద్రఖని, రమ్యకృష్ణలపై కీలక క్లైమాక్స్ ఫైట్‌ని చిత్రీకరిస్తున్నారు. ఈ పోరాట ఘట్టం చాలా కొత్తగా, ఆసక్తికరంగా ఉంటుందని.. దీనితో పాటు ప్రత్యేక గీతం సినిమాకి ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఇది 1897-1920 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగే ఆసక్తికర కథతో రూపొందుతున్న సినిమా. ఇందులో మనోజ్ శక్తిమంతమైన యోధుడిలా.. సరికొత్త లుక్‌లో అలరించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, ఫైట్స్: సుప్రీమ్ సుందర్, వింగ్ చున్ అంజి, కూర్పు: ఉజ్వల్ కులకర్ణి, ప్రొడక్షన్ డిజైన్: తాళ్లూరి కృష్ణ మోహన్, ఛాయాగ్రహణం: వేణు ఆచార్య.

# స్వచ్ఛాంధ్రతోనే సంపూర్ణ ఆరోగ్యం.-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 22**

స్వచ్ఛాంధ్రతోనే ప్రజల సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చునని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అథిగా పాల్గొని, ప్రారంభించారు. వడ్డె ఓబన్న సెంటర్ లో చీపిరి చేతబట్టి రోడ్లను శుభ్ర పరిచారు. అనంతరం 18వ వార్డులో ఇంటింటికీ తిరిగి, పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రజల వద్ద నుంచి సేకరిస్తున్న ఘన వ్యర్థాలను పరిశీలించారు. ప్రజల ఇళ్లకు నేరుగా వెళ్లి.., వారి సమస్యలను, మున్సిపల్ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక పంప్ హౌస్ ను సందర్శించి, అమృత్ స్కీం పథకం అమలుకు తరలించిన పైపులను పరిశీలించారు. మున్సిపల్ శాఖ క్వారీలోని నీటి మట్టాన్ని, పంపు హౌస్ లోని మోటర్లును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, కూటమి పార్టీల నాయకులు కజ్జం సైదయ్య, పోలూరి నరసింహారావు, కొమెర దుర్గారావు, అనంతర రాములు, వజ్రం నాయక్, సంబోజు వేణు, క్రాంతి కుమార్, లాల్, మంజుల వెంకటేశ్వర్లు, పెద్ద అంజి, చిన్న అంజి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా కులాల ఉన్నతి పాటుపడాలి.-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 22**

రాజకీయాలకు అతీతంగా కులాల ఉన్నతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వడియ రాజులు, నూరుబాషా, గౌడ, విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గాల పెద్దలతో వారి యొక్క సమస్యలపై సమీక్షించారు. అనంతరం ఆయా సామాజిక వర్గాల వినతి మేరకు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలకు స్థలం కేటాయిస్తారని హామీ ఇచ్చారు. స్మశాన వాటికలకు సైతం భూ సేకరణ జరుగుతుందని చెప్పారు. స్థలాలు కేటాయింపుతో పాటు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలను ప్రభుత్వం నగదు సాయం అందిస్తోందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా సామాజీకవర్గాల పెద్దలు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**
**కరకగూడెం ఆగస్టు 22 (జనసముద్రం న్యూస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్వహించిన జిల్లా స్థాయి సంయుక్త సమావేశంలో కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేలు, మండల అధ్యక్షులు, ఓటరు సర్వే పర్యవేక్షకులు, నియోజకవర్గ సమన్వయకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో చేర్పులుమార్పులు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కరకగూడెం మండలంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ రెండో దశను విజయవంతంగా పూర్తి చేసేందుకు పర్యవేక్షకులు, సమన్వయకర్తలు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సమన్వయంతో పనిచేస్తామని ఇక్బాల్ హుస్సేన్ తెలిపారు.

# అధికారుల స్పందనతోనే సమస్యల పరిష్కారం..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 22;**

అధికారుల స్పందనతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తోందని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. శనివారం మాచర్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి, పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలపై కూటమి ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని, గ్రౌండ్ లెవల్లో అధికారులు పరిష్కరాల మార్గాలు చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, కజ్జం సైదయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, కంభంపాటి అనిల్ కుమార్, అన్వర్, యంగ్ ప్రొపెషనల్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగనిర్వహించిన జనసేన మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్**
**ఈ.మనోహర్, ఆగస్టు 22,**

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం , నూతనగూడెం గ్రామంలో జనసేన సీనియర్ నాయకులు కొణతల ప్రసాద్ నివాసంలో పద్మవిభూషణ్ మెగాస్టార్ కొణిదెల చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగయి. ఈ కార్యక్రమం అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిరంజీవి తెలుగు సినీ పరిశ్రమకు చేసిన సేవలను నాయకులు కొనియాడారు. సమాజ సేవలో ఆయన చూపుతున్న అంకితభావాన్ని ప్రశంసించారు. జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యంతో మారిపోయిన కుందుర్పి





**కుందుర్పి, ఆగస్టు 22, జనసముద్రం న్యూస్ :**

మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో వెలిసిన గ్రామ దేవత ఆలయమంతా భక్తి పారవశ్యంతో మారిపోయింది. అనంతపురం జిల్లాలోనే అత్యంత చారిత్రక ప్రాంతమైన కళ్యాణ దుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఇలాఖిలో రాయలసీమ ముద్దు బిడ్డ కుందుర్పి రాజ్యసీమలో కొలువుదీరిన అమ్మలగన్న అమ్మ, శక్తి స్వరూపిణి గొప్ప మాహిమన్వితరాలైన సంతాన ప్రధాత శ్రీ కుందుర్పమ్మ వెలసినది. ఈ ఆలయంలో శ్రావణ వరలక్ష్మీ పర్వదినం సందర్భంగా. వరలక్ష్మి వ్రతం వేడుకలును కన్నులపండువగా చేపట్టారు.ఐదువందలు ,నూరు రూపాయలు,పది రూపాయలు నోట్లుతో పూలహారం తరహాలో అలంకరణ భక్తలను కట్టిపడేసింది.

ఆలయ విశేషాలు పూజా మహోత్సవం.కాగా సర్వమంగళ స్వరూపిణి అయిన శ్రీ కుందుర్పమ్మను వరలక్ష్మీ దేవిగా నేడు కొలుస్తూ వివిధ రంగురంగుల పుష్పాలుతో, పట్టు వస్త్రాలు, విశేష ఆభరణాలతో సర్వాంగ సుందరంగా చూపరులను అకట్టుకొనేలా అలంకరించడం విశేషం. వేకువజాము నుంచే వేద పండితుల మంత్రోచ్ఛారణలనడుమ అమ్మవారికి పంచామృతా అభిషేకాలు, విశేష కుంకుమార్చనలు, లలితా సహస్రనామ పారా యణాలును అత్యంత వైభవంగా నిర్వహించారు.

కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా భక్తుల పాలిట కొంగుబంగారమైన కుందుర్పమ్మ సన్నిధిలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వరలక్ష్మీ వ్రతాలును నోములును భక్తిశ్రద్ధలతో ఆచరించారు. భక్తుల పాలిట కరుణామృత మూర్తిగా ప్రసిద్ధి గాంచి వెలుగొందుతున్న కుందుర్పమ్మను దర్శించుకొనేందుకు మండలంలోనే చుట్టుపక్కల గ్రామాలునే కాక రాయలసీమ నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తాకిడి తరలిరావడం మరో విశేషం. ఆలయ ప్రాంగణమంతా ఓం శ్రీ కుందుర్పమ్మ దేవి నమః అనే నామస్మరణలతో, మంగళ వాయిద్యాల ధ్వనులతో దద్దరిల్లింది. అమ్మవారిని అందరును చల్లగా దీవించాలని అనుగ్రహం పొందారు. కుందుర్పి గ్రామదేవత మూర్తి ఆలయం ఆధ్యాత్మిక శోభతో బాసిల్లిపోయింది.

ఆలయ కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దర్శనం కోసం క్యూలైన్ల ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.అనంతరం భక్తులుకు తీర్థప్రసాదాలు ను పంచి పెట్టినారు.

# పరనింద, ఆత్మ స్తుతి మానండి:ఆదివాసీ పార్టీ



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 22**

అల్లూరి జిల్లా పాడేరు పరనింద, ఆత్మ స్తుతి మానుకోవాలని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుమొట్టడం రాజబాబు కొన్ని ఆదివాసీ సంఘాలకు సూచించారు.స్థానిక గిరిజనులకు ఉపాధ్యాయ నియామకాలలో శత శాతం రిజర్వేషన్ కల్పించే జిఓ నెంబర్ 3ని సుప్రీంకోర్టు రద్దు చేస్తే, పునరుద్ధరించాలని పోరాటం కొనసాగింది. రివ్యూ పిటిషన్ వేస్తే కొట్టి వేయడం జరిగింది.ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిపక్ష హోదాలో అరకు, కురుపాం ఎన్నికల సభలలో జిఓ నెంబర్ 3 ఇచ్చింది మేమే,రద్దు అయింది కాబట్టి తిరిగి తెచ్చేది మేమేనని హామీ ఇవ్వడం జరిగింది. ఎన్నికలు అయిపోయాయి, అరకువాలీ, పాడేరు అసెంబ్లీలతోపాటు అరకు పార్లమెంట్ కూడా చంద్రబాబు నాయుడుకి వ్యతిరేకంగా తీర్పు నివ్వడం జరిగింది.కారణాలు ఏమైనా కావచ్చు కానీ చంద్రబాబు ఇచ్చిన హామీ మాత్రం నెరవేర్చాలి.ఇక్కడ గెలిచినా ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చాలి. జిఓ నెంబర్ 3 మీద ఈ గెలిచినా ఎమ్మెల్యేలు కానీ ఎంపీ కానీ ఏమైనా హామీ ఇచ్చారా, హామీ ఇవ్వకుండా వీరిని ఎలా గెలిపించారు.ప్రస్తుత ఎమ్మెల్యేల పాత్ర ఏంటి, శతశాతం రిజర్వేషన్ కోసం ఏమి చేస్తారు.సామాన్య ఆదివాసీ జనం పోరాటం చేస్తున్నట్లు పోరాడుతారా లేదా ఎమ్మెల్యేలకు ఏమైనా అధికారం ఉందా అని ఆదివాసీలుగా మనం ఎందుకు ఆలోచించం లేదు.షెడ్యూల్ ప్రాంతంలో పరిపాలన మొత్తం గిరిజన సలహా మండలి(టిఏసి) సలహా మేరకే జరగాలి. ఆ గిరిజన సలహా మండలిలో ఏడు మంది గిరిజన ఎమ్మెల్యేలు, మరికొంతమంది గిరిజనులు సభ్యులుగా ఉన్నారు. ఆ ఏడుగురు ఎమ్మెల్యేలు, మిగతా సభ్యులు ఏమి చేస్తున్నారని మనమెందుకు ప్రశ్నించకూడదు.అలాగే గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్, డైరెక్టర్ లు గిరిజనులే కానీ శతశాతం రిజర్వేషన్ వారికి ఉపయోగం లేదని వారు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నారు.ఆదివాసీ సంఘాలు ఎవరి స్థాయిలో వారు ఉద్యమం చేస్తూనే ఉన్నారు. ప్రభుత్వమే దిగి వచ్చి ఆదివాసీ సంఘాలతో చర్చలు జరిపింది. రాష్ట్ర చరిత్రలో ఆదివాసీ సంఘాలతో మొట్టమొదటి సమావేశం అయి ఉండవచ్చు.ఆ సమావేశానికి కొన్ని సంఘాలు వచ్చాయి, కొన్ని సంఘాలు రాలేదు. ఎవరు ఇష్టం వారిది.వెళ్లిన వారిని రాని వారు తిట్టడమేంటీ, ఎవరు వెళ్లిన, వెళ్లక పోయినా కావాల్సిన ఫలితం శతశాతం రిజర్వేషన్ కదా, ఇలా ఒకరికి ఒకరు తిట్టు కోవడం వల్ల ఆదివాసీల బలహీనత గమనించి ఫలితం ఆలస్యం అవ్వొచ్చు. ప్రభుత్వం వేసిన హైపర్ కమిటీలో విశ్రాంతి ఐఏఎస్ ఆదివాసీ ఉండటం తప్పా, ఆ కమిటీలోకి మీరు వెళ్లి ఆయన తప్పు చేస్తే మీరు సరిచేయవచ్చు కదా, అంతేకాని చౌకబారు మాటలతో జాతిని చౌకబారు చేయవద్దని, అందరినిగౌరవించుకొందాం, ఆదర్శంగా ఉందాం, అంతే కానీ మా సంఘం చాలా గొప్పది, అవతలి సంఘం అస్సలు మంచిది కాదని పరనింద ఆత్మస్తుతి మానండని రాజబాబు హితువు పలికారు.

# చక్రధర్ డిగ్రీ కళాశాలలో జరిగిన హెచ్ఐవి & ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, ఆగష్టు 22;**

మాచర్ల ఐ సి టి సి కౌన్సిలర్ శ్రీనివాసరావు సార్ ప్రణాళికలో భాగంగా చక్రదర్ డిగ్రీ కాలేజీ లో రీడ్స్ ఎన్జీఓ ఆధ్వర్యంలో హెచ్ఐవి & ఎయిడ్స్ అవగాహన ఐఈసి కార్యక్రమం శనివారం నిర్వహించబడింది.ఈ ఐఈసి కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ కె. సాయి మార్కొండా రెడ్డి , కౌన్సిలర్ పాల్గొని విద్యార్థులకు హెచ్ఐవి & ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. సమాజంలో హెచ్ఐవి & ఎయిడ్స్ పై సరైన అవగాహన కల్పించడంలో ఐఈసి క్యాంపెయిన్ల ప్రాముఖ్యతను వివరించారు. హెచ్ఐవి నివారణ, సకాలంలో హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవడం, అలాగే హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష మరియు అపోహలను తగ్గించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే యువత మరియు విద్యార్థులు హెచ్ఐవి & ఎయిడ్స్ అవగాహనలో కీలక పాత్ర పోషించగలరని సర్ తెలిపారు. హెచ్ఐవి & ఎయిడ్స్ కు సంబంధించిన సరైన సమాచారాన్ని తమ స్నేహితులు, కుటుంబ సభ్యులు మరియు సమాజంలోని ఇతరులకు తెలియజేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు.



విద్యార్థులు ఆరోగ్యకరమైన మరియు బాధ్యతా యుతమైన ప్రవర్తనను అలవర్చుకోవడంతో పాటు, హెచ్ఐవి నివారణ మరియు అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములు కావాలని సూచించారు.

# 18 ఏళ్లు నిండిన ప్రతి యువత ఓటరుగా నమోదు చేసుకోవాలి



**జన సముద్రం న్యూస్ । నాంపల్లి నల్లగొండ । ఆగస్టు 22**

నాంపల్లి: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన హక్కు మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత కూడా అని నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి అన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో యువత పాత్ర ఎంతో కీలకమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని ఎన్నికల సమయంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఓటరుగా నమోదు చేసుకోని యువతీ యువకులు ఆలస్యం చేయకుండా ఓటరు నమోదుకు ముందుకు రావాలని సూచించారు.ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో కూడా ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని కోరారు.ఓటరు నమోదుకు ఆధార్ కార్డు జనన ధృవీకరణ పత్రం లేదా 10వ తరగతి మెమో బోనఫైడ్ సర్టిఫికెట్ రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు చిరునామా ధృవీకరణ పత్రం మొబైల్ నంబర్ తదితర వివరాలు అవసరమని రవీందర్ రెడ్డి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ అవసరమైన పత్రాలతో ఓటరుగా నమోదు చేసుకోవాలని చెప్పారు. గ్రామాలు వార్డు సచివాలయాలు మీ సేవా కేంద్రాలతో పాటు ఎన్.వీ.ఎస్.పీ పోర్టల్ ద్వారా కూడా ఓటరు నమోదు చేసుకునే అవకాశం ఉందని అలాగే ఓటరు జాబితాలో తమ పేరు చిరునామా ఇతర వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. వివరాల్లో ఏమైనా తప్పులు ఉంటే వాటిని సరిచేసుకునేందుకు సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు యువత దేశానికి భవిష్యత్తు శక్తి అని ప్రజాస్వామ్యంలో యువత భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఓటు వేయడం మాత్రమే కాకుండా ఓటు విలువను అర్థం చేసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించడం ప్రతి పౌరుడి కర్తవ్యమని పేర్కొన్నారు ఓటు హక్కు మన హక్కు మాత్రమే కాదు మన బాధ్యత కూడా మన ఓటు మన భవిష్యత్తును నిర్ణయించే శక్తి. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలి అని కత్తి రవీందర్ రెడ్డి అన్నారు. గ్రామాల్లోని కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు యువజన నాయకులు ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను గుర్తించి వారు ఓటరుగా నమోదు అయ్యేలా ప్రోత్సహించాలని ఆయన కోరారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండాలి.. ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలంగా నిలవాలి. యువత ముందుకు వచ్చి ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలి.

## రాఖీ పండుగపై అపోహలు వీడండి : సదానిరంజన్ సిద్ధాంతి

### ఆగస్టు 28న రాఖీ పండుగ:పౌర్ణమి తిథిపై స్పష్టత



**ఎల్కతుర్తి, ఆగస్టు 22 (జనసముద్రం):**
రాఖీ పండుగను ఎప్పుడు నిర్వహించాలనే విషయంలో ప్రజల్లో నెలకొన్న అపోహలను వీడాలని వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలిపారు.ఆగస్టు 27, 28 తేదీల్లో పౌర్ణమి తిథి ఉండటంతో రాఖీ పండుగ నిర్వహణపై సందేహాలు వ్యక్తమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.పౌర్ణమి తిథి ఆగస్టు 27న ఉదయం 9:08 గంటలకు ప్రారంభమై, ఆగస్టు 28న ఉదయం 9:48 గంటలకు ముగుస్తుందని తెలిపారు.శాస్త్రోక్తంగా పౌర్ణమి తిథి ఆధారంగా ఆగస్టు 28న రాఖీ పండుగ నిర్వహించుకోవడం సముచితమని సదానిరంజన్ సిద్ధాంతి వివరించారు. అలాగే ఆగస్టు 28న ఉదయం 6:23 నుంచి 9:48 గంటల వరకు, మధ్యాహ్నం 12:14 నుంచి 1:05 గంటల వరకు రాహు కేతు దోష నివారణకు పూజలు నిర్వహించుకోవచ్చని తెలిపారు.ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకుండా, శాస్త్రోక్తమైన వివరాలను తెలుసుకుని రాఖీ పండుగను నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.

## పిన్నెల్లి రౌడీయిజంకు పరాకాష్ట చెన్నారెడ్డి హత్య

**-మెగా డీఎస్సీపై గొడ్డలి పార్టీ విష ప్రచారం..!**
**-ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వ్యక్తి జగన్..!**
**-ప్రతిభవంతులైన యువతపై వైసీపీ విష ప్రచారం..!**
**-మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి..**



**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 22**
పిన్నెల్లి సోదర్ల రౌడీయిజానికి పరాకాష్ట వైసీపీ నేత నవులూరి చెన్నారెడ్డి దారుణ హత్య అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అభివర్ణించారు. శనివారం పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిలు సృష్టిస్తున్న హత్యోదంతాలపై, డీఎస్సీ పై జగన్ రెడ్డి చేస్తున్న విష ప్రచారంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీలో ఉన్న మనవాళ్లే తన కుమారుడిని హత్య చేశారని, మీడియా సమక్షంలో హతుడి తండ్రి నవులూరి భాస్కర్ రెడ్డి కుండబద్దలు కొట్టినట్లు చెప్పడం.. జగన్ రెడ్డి దిగజారిన రాజకీయాలను చెప్పుతో కొట్టినట్లైయిందని ఎద్దేవా చేశారు. గొడ్డలి పార్టీ చేసిన హత్యను తనపై మోపాలని చూడటం పిన్నెల్లి సోదర్ల నీచ రాజకీయాలకు అద్దం పడుతున్నాయని మండిపడ్డారు. పిన్నెల్లి సోదర్ల మార్పుకు రెండేళ్ల సమయం ఇచ్చామని, ఇంకా మారకుండా హత్యలు చేస్తాం.. నియోజకవర్గంలో హింసను ప్రేరేపిస్తాం అంటే సహించేది లేదు అని హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా కూటమి ప్రభుత్వంలో అన్నీ వర్గాలకు వారికి సంక్షేమం అందుతుందని, అభివృద్ధి ఫలాలను సమానంగా పొందుతున్నారని గుర్తు చేశారు. వేల కోట్లతో చేపట్టిన అభివృద్ధిని రోల్ మోడల్ గా తీసుకుని, కూటమి పార్టీల నేతలు స్థానిక ఎన్నికలకు సన్నద్ధమవుతుంటే.., అరాచకమే లక్ష్యంగా వైసీపీ నాయకులు అలజడులు సృష్టించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారని విమర్శించారు. ఎన్నో విపత్తును ఎలా ఎదుర్కొని, రైతాంగాన్ని కాపాడుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రమిస్తుంటే.., ధర్నాలతో రైతు జీవితాలతో జగన్ ఆటలాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వ్యక్తి జగన్ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని తెలివి తక్కువ మాజీ ముఖ్యమంత్రి జగన్ తెలుగు జాతికి, రాష్ట్రానికి పట్టిన దరిద్రం అని ఎమ్మెల్యే జూలకంటి విమర్శలు గుప్పించారు. అహర్నిశలు మేదస్సును దారపోసి, కష్టపడి చదివి, పోటీ పరీక్షలను తట్టుకుని మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన యువత ప్రతిభను జగన్ అండ్ కో అపహస్యం చేస్తున్నారని వాపోయ్యారు. జాబ్ క్యాలెండర్ తో దగా చేసిన దుర్మార్గుడు జగన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. శవానందంతో వైసీపీ చేస్తున్న రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. క్రెడిబులిటీ లేని వ్యక్తి క్రెడిట్ చోరీ అంటూ ఆరోపించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రోజురోజుకు వైసీపీ గ్రాఫ్ పడిపోతుందని, జీవితంలో వైసీపీ అధికారంలోకి రాదని, కూటమి ప్రభుత్వం సుస్థిరంగా అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## హరిచంద్రపురం నుండి నకరికల్లు కుడి కాలువ వరకు గల ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించాలి

### కాసా రాంబాబు,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, ఆగష్టు 22:**
"హరిచంద్రపురం - నకరికల్లు ఎత్తిపోతల" పథకాన్ని వెంటనే ప్రారంభించాలని శనివారం నర్సరావుపేట పట్టణంలోని సీపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ శాసన సభ స్పీకర్ కోడెల శివప్రసాద్ శంకుస్థాపన చేసిన "హరిచంద్రపురం - నకరికల్లు ఎత్తిపోతల పథకం" పల్నాడు ప్రజల రైతాంగ జీవనాడని, అలాంటి పథకాన్ని పాలకులు నిర్లక్ష్యం చేయటం తగదని ఈ ప్రాజెక్టు ద్వారా పల్నాడు జిల్లా, ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాలో కూడా త్రాగు, సాగునీరు పుష్కలంగా లభిస్తుందని డెల్టా ప్రాంతం లాగా ఇక్కడ కూడా భూములు సాగు చేసుకోవచ్చని ఈ ప్రాజెక్టును ప్రారంభించిన టిడిపి ప్రభుత్వం పథకాన్ని పూర్తి చేయడానికి సరైన ప్రణాళిక రూపొందించి నిధులు కేటాయించాలని సిపిఐ పార్టీ కోరుతుంది. పల్నాడు జిల్లా కరువు కోరల్లో కొట్టుమిట్టాడుతుందని, ఎక్కడో మహారాష్ట్రలో అక్కడి ప్రాజెక్టులు నిండి నాగార్జునసాగర్ కు నీరు వస్తే తప్ప ఈ పల్నాడు, ఉమ్మడి గుంటూరు బాపట్ల ప్రకాశం జిల్లాలో త్రాగునీరు సాగునీరు పశువులకు నీరు అందలేని పరిస్థితిలో రైతాంగం ప్రజలు ఉన్నారని, నాగార్జునసాగర్ కుడి కాలువ ఆయకట్టుకు ప్రత్యాయమే హరిచంద్రపురం నకరికల్లు ఎత్తిపోతల పథకం అని ఎల్ ని నో ప్రభావం వల్ల పల్నాడు జిల్లా భూములన్నీ బీడు భూములుగా మారిపోయాయి అని, పంట భూముల్ని బీటలు వారాయని, పోలవరం ప్రాజెక్ట్ పనులు త్వరగా పూర్తిచేయాలని, రాష్ట్రంలోనూ పల్నాడు జిల్లాలోను ఉన్న పెండింగ్ ప్రాజెక్టులన్ని ఎత్తిపోతల పథకాలు అన్నిటిని తక్షణమే పూర్తి చేయాలని రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కు చట్టబద్ధత చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సత్యనారాయణ రాజు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ మండల కార్యదర్శి రొడ్డా అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో, దాత సహాయంతో మహా అన్నప్రసాద భోజనాల పంపిణీ

### శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, ఆగష్టు 22:**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వద్ద గత రెండు సంవత్సరముల నుండి శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో మహా అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. ఈ శనివారం దాతలుగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో 300 మందికి అన్నప్రసాద భోజనాలకు సహకారం అందించారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని, లక్ష్మి, భవిరిశెట్టి. సీతామహాలక్ష్మి, పల్లా పద్మ, ప్రదీప్తి, త్రివేణి, బచ్చు నాగమణి, సూరే. ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లాలో పాఠశాలల్లో తప్పనిసరి కౌన్సెలింగ్ నిర్వహించాలి

### డీఈఓ కి వినతిపత్రం అందజేసిన యునైటెడ్ ఓటర్స్ సోషల్ ఫౌండేషన్ సభ్యులు



**హనుమకొండ ఆగస్టు 22 (జనసముద్రం)**
నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలోని నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రూపా రెడ్డి దారుణ హత్య నేపథ్యంలో హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు తప్పనిసరిగా కౌన్సెలింగ్, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని యునైటెడ్ ఓటర్స్ సోషల్ ఫౌండేషన్ డిమాండ్ చేసింది.ఈ మేరకు ఫౌండేషన్ సభ్యులు హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో)ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రూపా రెడ్డి హత్య ఘటన విద్యా వ్యవస్థకు, సమాజానికి తీవ్రమైన హెచ్చరికగా నిలిచిందన్నారు.విద్యార్థుల్లో భావోద్వేగ నియంత్రణ, నైతిక విలువలు, మానసిక ఆరోగ్యం, కోప నియంత్రణ, వివాదాల పరిష్కారం వంటి అంశాలపై నిరంతర అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.పాఠశాలల్లో వృత్తిపరమైన కౌన్సెలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి, విద్యార్థులు తమ వ్యక్తిగత, కుటుంబ, విద్యా సమస్యలను గోప్యంగా కౌన్సెలర్లతో పంచుకునేలా సురక్షిత వాతావరణం కల్పించాలని కోరారు. అలాగే విద్యార్థుల్లో అసాధారణ, దూకుడు లేదా బెదిరింపు ప్రవర్తనను ముందుగానే గుర్తించేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఉపాధ్యాయులు తమకు ఎదురయ్యే బెదిరింపులు, దూకుడు ప్రవర్తన వంటి అంశాలను ఎలాంటి పరిపాలనా ఇబ్బందులకు భయపడకుండా నివేదించేలా ప్రత్యేక విధానం రూపొందించాలని కోరారు. నేరాల పర్యవసానాలు, చట్టపరమైన అంశాలు, జీవితం పట్ల గౌరవం, మానవత్వం, సానుభూతి, క్రమశిక్షణ వంటి విలువలపై విద్యార్థులకు వయస్సుకు అనుగుణంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.పిల్లల భద్రతతో పాటు ఉపాధ్యాయుల భద్రత కూడా సమానంగా ముఖ్యమని, ప్రభుత్వం, విద్యాశాఖ, పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, సమాజం సమన్వయంతో పనిచేసినప్పుడే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిరోధించగలమని యు వి ఎస్ ఎఫ్ సభ్యులు పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలో కౌన్సెలింగ్ శిబిరాలు, విద్యార్థుల అవగాహనా కార్యక్రమాలు, ఉపాధ్యాయుల భద్రతా అవగాహనా కార్యక్రమాల నిర్వహణకు తమ సంస్థ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మీసాల విజయ్, కొంగంటి రాజ్‌కుమార్, బుర్ర రామ్ నారాయణ, గుజ్జుల విజయ్, గోల్కొండ రజనీకాంత్, మునిగడప శశిధర్, జనగాని నాగరాజ్, పల్లకొండ విజయ్ సూర్య, మస్కా అన్వేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతికి వారధులు జానపద కళాకారులు:

### ఘనంగా ప్రపంచ జానపద దినోత్సవంభట్టు కిషన్‌కు జానపద కళారత్న పురస్కారం



**హనుమకొండ ఆగస్టు 22 (జనసముద్రం)**
జానపద కళాకారులు సంస్కృతికి వారధులని జానపద గిరిజన విజ్ఞాన పీఠాధిపతి ఆచార్య గడ్డం వెంకన్న అన్నారు. ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం వరంగల్ హంటర్ రోడ్డులోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆచార్య గడ్డం వెంకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ గిరిజన జానపద కళాకారుడు భట్టు కిషన్‌కు జానపద కళారత్న పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆచార్య గడ్డం వెంకన్న మాట్లాడుతూ 1995 నుంచి జానపద గిరిజన విజ్ఞాన పీఠం వేలాది మంది కళాకారులను గుర్తించి వారి అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. కళాకారులకు ప్రభుత్వం ద్వారా ఇళ్లు, ఇంటి స్థలాలు ఇప్పించడంతో పాటు వివిధ రాష్ట్రాల్లో ప్రదర్శనలకు అవకాశాలు కల్పించి ప్రోత్సహించినట్లు తెలిపారు.రాష్ట్రస్థాయి జానపద, గిరిజన కళోత్సవాలు నిర్వహించి కళాకారులకు గుర్తింపు తీసుకురావడంతో పాటు ప్రభుత్వ పింఛన్లు, సంక్షేమ పథకాలు అందేలా కృషి చేశామన్నారు.జానపద, గిరిజన విజ్ఞాన అంశాలపై పరిశోధనలు, డాక్యుమెంటేషన్ చేస్తూనే కళోత్సవాలు నిర్వహిస్తూ కళాకారుల సంక్షేమానికి పీఠం కృషి చేస్తోందన్నారు.పురస్కార గ్రహీత భట్టు కిషన్ మాట్లాడుతూ 45 సంవత్సరాలకు పైగా బంజారా తెగకు సంబంధించిన సాంస్కృతిక కథలతో పాటు తుల్జా భవాని, రాణా ప్రతాప్ సింగ్ తదితరుల కథలను ప్రదర్శిస్తూ బంజారా సమాజంలో గౌరవం పొందినట్లు తెలిపారు. గత 40 సంవత్సరాలుగా పీఠంతో ఉన్న అనుబంధాన్ని గుర్తించి జానపద కళారత్న పురస్కారంతో సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీమంతుల దామోదర్ మాట్లాడుతూ ఎంతోమంది జానపద కళాకారులను వెలికితీసి సమాజానికి పరిచయం చేసిన సంస్థగా పీఠం గుర్తింపు పొందిందన్నారు. డాక్టర్ బాసాని సురేష్ మాట్లాడుతూ జానపద కళాకారుల అభ్యున్నతికి పీఠం చేస్తున్న కృషిని కొనియాడారు.డాక్టర్ చూరపల్లి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 15కుపైగా ఆశ్రిత కులాలపై పీఠం డాక్యుమెంటేషన్ పూర్తి చేసి పుస్తక ప్రచురణకు సిద్ధం చేసిందన్నారు. ఇప్పటికే కొన్ని పుస్తకాలు విడుదలయ్యాయని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా పుస్తకాలను ప్రచురించడం అభినందనీయమన్నారు.విశ్రాంత ఉపాధ్యాయుడు పారేపల్లి రవీందర్ మాట్లాడుతూ ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా జానపద కళాకారులను సన్మానించడం ఆనందదాయకమన్నారు.కార్యక్రమంలో పీఠం సిబ్బంది మహమ్మద్ అలీ ఖాన్, పరిశోధకులు సానబోయిన సతీష్, రాంబాబు, కీరావత్ సుధాకర్, నానగోని అంజనేయులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఈగ వెంకటేశ్వర్లు, గుర్రం రాజమౌళి, బొద్దుల వెంకటేశ్వర్లు, కోదూరి రమేశ్, ఎం.ఏ. తెలుగు విద్యార్థులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యం









**-అమృత్ 2.0 పైప్ లైన్ శంకుస్థాపన కార్యక్రమంలో**
**-నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్**
**-నరసాపురం టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు**

**నరసాపురం ఆగస్టు 22 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
నరసాపురం పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన, నాణ్యమైన తాగునీటిని అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ అన్నారు. నరసాపురం పట్టణం 15వ వార్డు కార్తికేయ నగర్‌లో అమృత్ 2.0 పథకం కింద చేపట్టనున్న పైప్‌లైన్ పనులను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరసాపురం పట్టణ ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా రూ.125.92 కోట్ల వ్యయంతో అమృత్ 2.0 పథకం ద్వారా సమగ్ర మంచినీటి సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ధవళేశ్వరం నుంచి సుమారు 62 కిలోమీటర్ల మేర పైప్‌లైన్లు ఏర్పాటు చేసి నేరుగా నరసాపురం పట్టణానికి సురక్షితమైన గోదావరి జలాలను తీసుకురావడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కృషితో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో నరసాపురం, భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం, తణుకు, ఆకివీడు పట్టణాలకు గోదావరి జలాలను తాగునీటి అవసరాల కోసం అందించేలా సుమారు రూ.450 కోట్లతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. అమృత్ 2.0 నిధులతో నరసాపురం పట్టణంలో 25 లక్షల లీటర్ల సామర్థ్యంతో మూడు రిజర్వాయర్ల నిర్మాణం చేపడుతున్నామని, రోజుకు ఒక కోటి లీటర్ల నీటిని శుద్ధి చేసే సామర్థ్యం కలిగిన వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా కొత్తగా సుమారు 8,200 తాగునీటి కుళాయి కనెక్షన్లు అందించడంతో పాటు, ఇప్పటికే ఉన్న సుమారు 10,000 కనెక్షన్లకు కూడా సురక్షితమైన తాగునీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రస్తుతం నరసాపురం పట్టణంలో ఉన్న పాతబడిన మంచినీటి పైప్‌లైన్లను దశలవారీగా తొలగించి వాటి స్థానంలో నూతన పైప్‌లైన్లను ఏర్పాటు చేయడంతో పాటు, మొత్తం నీటి సరఫరా వ్యవస్థను ఆధునీకరించి మరింత బలోపేతం చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత పట్టణంలోని అనేక ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులు గణనీయంగా తగ్గి, నాణ్యమైన నీరు సక్రమంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో కూడా నరసాపురం పట్టణ ప్రజలకు రోజుకు రెండు పూటలా తాగునీటిని అందించేలా ఈ వ్యవస్థను రూపొందిస్తున్నామని తెలిపారు. అమృత్ 2.0 పనులు పూర్తయిన అనంతరం ధవళేశ్వరం నుంచి నేరుగా నరసాపురం పట్టణానికి గోదావరి జలాలు చేరేలా శాశ్వతమైన మంచినీటి సరఫరా వ్యవస్థ అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం తదితర రంగాల్లో నరసాపురం పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని బొమ్మిడి నాయకర్ అన్నారు. నరసాపురం పట్టణ ప్రజలకు నిరంతరాయంగా, నాణ్యమైన మరియు సురక్షితమైన తాగునీటిని అందించడమే తన ప్రధాన లక్ష్యమని, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ,రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి చైర్మన్ కొల్లు పెద్దిరాజు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు ,ఏఎంసీ వైస్ చైర్మన్ దేసినీడి గంగాధర్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ వలవల నాని, జిల్లా డెల్టా వైస్ చైర్మన్ గుబ్బల మారాజు, బిజెపి నాయకురాలు గన్నాబత్తుల సత్యవతి,మొగల్తూరు సొసైటీ అధ్యక్షులు నిప్పులేటి తారకరామారావు,బొమ్మిడి కృష్ణమూర్తి, బొమ్మిడి కుమారి, తోటా అరుణ, అంబటి అరుణ ,కొప్పాడ కృష్ణవేణి,గంట కృష్ణ,కాచర్ల మోహన్రావు , పెమ్మాడి కిరణ్, వాతాడి రమేష్ మరియు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలపరిష్కారానికి కృషి చేయాలని..

## జాయింట్ కలెక్టర్ సంజన సింహాకు డివిఎంసి మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ విజ్ఞప్తి





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, ఆగష్టు 22:**
పల్నాడు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీల భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన సింహాకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం పల్నాడు జిల్లా నరసరావుపేట లోనికలెక్టరేట్ లో జరిగిన ఎస్సీ, ఎస్టీలు & దివ్యాంగుల ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో
ఆయన బాధితులతో కలిసి పలు రకాల భూ సమస్యలపై జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ అద్దెయ్యకు అర్జీలు అందజేశారు.
వారు సమస్యలపై సానుకూలంగా స్పందించి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలియజేశారని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ తో పాటు విజయపురి సౌత్, నాగార్జునసాగర్ మరియు గుళ్లపల్లి భూ సమస్యల బాధితులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రుణం తీర్చుకుంటాం

**నెల్లూరు, ఆగస్టు 22, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
ఇచ్చిన మాటకు కట్టుబడి బీసీ సామాజిక వర్గానికి తిరిగి34% శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాన్ని బీసీ సామాజిక వర్గం హర్షం వ్యక్తం చేశారు.
ఆయన తీసుకున్న నిర్ణయంపై బీసీ సామాజిక వర్గ నాయకులు దొరవారి సత్రం మండల టిడిపి కార్యాలయంలో శనివారం అభినందన సభ నిర్వహించారు. గత ప్రభుత్వ పాలకులు 34% శాతం రిజర్వేషన్ రద్దు చేసిన సంగతి తెలిసింది. ఆ సామాజిక వర్గం అని రంగాలలో ముందుకు వెళ్లడానికి తిరిగి పునరుద్ధరించిన రిజర్వేషన్.
చారిత్రాత్మక నిర్ణయంగా చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. గత ప్రభుత్వంలో జీవో నెంబర్ 559,560లతో కథ ప్రభుత్వం 24 శాతానికి తగ్గించి తీరని అన్యాయం చేశారని దుయ్యబట్టారు. ప్రజా ప్రతినిధులకు రాజకీయరంగంలో మంచి అవకాశాలు కల్పించేందుకు తిరిగి పునరుద్ధరించిన 34 రిజర్వేషన్



శాతం మీ అందరితో అవకాశాలు ఏర్పాటు తాయని ఆనందం వ్యక్తం చేశారు. ఆయన రుణం తీర్చుకోవడానికి రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థుల విజయానికి కట్టుబడి పని చేస్తామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, బీసీ సామాజిక వర్గ నేత లు మాజీ ఎంపీపీ ఇట్టికుంట రత్నయ్య, సంచి విజయ్ కుమార్, ఎస్ కే షబ్బీర్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# చెంగాళమ్మ లే అవుట్ లో గుర్తు తెలియని మృతదేహం



**నెల్లూరు, ఆగస్టు 22, జనసముద్రం జిల్లా ప్రతినిధి**
సూళ్లూరుపేట పట్టణ పరిధిలోని చెంగాళమ్మ లేఅవుట్ వెంచర్ వద్ద శనివారం గుర్తు తెలియని 35 ఏళ్లు కల మృతదేహం వెలుగులోకి వచ్చింది. మృత దేహం పై గాయాలు కనిపించాయి. మృతి చెందిన వ్యక్తిని బురద మట్టి లోపలకు తొక్కిపెట్టి ఉంచిన కొందరు కంటపడి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో డీఎస్పీ చెంచు బాబు తక్షణం స్పందించారు. సీఐ మురళి, ఎస్సై అజయ్ కుమార్ సహచర సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బురద మట్టి నుండి బయటకు తీసి నీటితో కడిగించే ఆనవాళ్లు గుర్తించారు. చనిపోయిన వ్యక్తి వివరాల కోసం, మృతి చెందడానికి కారణాలను తెలుసుకోవడానికి ప్రత్యేక పోలీసు బృందాన్ని నియమించారు. ఈ సంఘటనపై ఎస్సై అజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు వెల్లడించారు.

# ఎంపీటీసీ సెగ్మెంట్ల విభజనకు తుది జాబితా ప్రదర్శన...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి**
**సుబ్రహ్మణ్యం. ఆగస్టు.22.**
మండలంలోని ఎం.పీ.టీ.సీ. సెగ్మెంట్ల విభజనకు సంబంధించిన తుది జాబితా ప్రచురణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఆ జాబితాను ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ ప్రదర్శించారు. ఎంపీటీసీ సెగ్మెంట్ల తుది విభజన ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేశామని ఆయన చెప్పారు. తుది జాబితాను ప్రజల పరిశీలనార్థం ప్రచురించినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. తుది



ప్రచురణకు సంబంధించిన వివరాలను మండల ప్రజలు పరిశీలించుకోవచ్చని ఇమ్రాన్ తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో భక్తకోటి కోలాహలం...







**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి.**
**సుబ్రహ్మణ్యం. ఆగస్టు. 22.**
దోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తకోటి అధికసంఖ్యలో పోటెత్తటంతో ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి చేపట్టిన పూజల వల్ల పుణ్యఫలం అధికంగా లభిస్తుందని వేద పండితులు అన్నారు. స్వామివారి దర్శనంతో మనశ్శాంతి, కుటుంబ సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం కలుగుతాయని భక్తుల నమ్ముతున్నారు. ఉదయం తొలిపూజగా స్వామివారికి సుప్రభాత సేవ అనంతరం పంచామతాలు, పాలు, జలాలతో స్వామివారికి విశేష అభిషేకం. విశేష పుష్పాలు, ఆభరణాలతో స్వామి వారికి అలంకరణ, దీపారాధనతో పాటు విశేష నైవేద్యం సమర్పించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ పర్యవేక్షించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి టిడిపి శ్రీకారం.

**తిరుపతి జిల్లా వాకాడు మండలం టిడిపి నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. నాడు కాంగ్రెస్ కంచుకోట, నేడు వైసిపి వర్గీయుల గ్రామం నవాబుపేటలో టిడిపి సీనియర్ నాయకుడు స్థానిక సంస్థల ఎన్నికల టిడిపి శ్రీకారం.**

**నెల్లూరు ఆగస్టు 22, జన సముద్రం జిల్లా ప్రతినిధి**
తిరుపతి జిల్లా వాకాడు మండలం టిడిపి నాయకులుశుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. నాడు కాంగ్రెస్ కంచుకోట, నేడు వైసిపి వర్గీయుల గ్రామం నవాబుపేటలో టిడిపి సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి లు ఆ గ్రామంలో ఎన్నికలప్రచారం నిర్వహించారు. గ్రామ పెద్దలతో సమావేశమై వారి సమస్యలను అడిగి



తెలుసుకుని సత్వరం వారి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రానున్న ఎంపీటీసీ,జడ్పిటిసి,సర్పంచ్ ఎన్నికల్లో టిడిపి మద్దతుదారులకు ఓటు వేయాలని ఆ ఇద్దరు నాయకులుఅభ్యర్థించారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు మామిడి.గోవిందయ్య,మైనార్టీ నాయకులు ఎస్.కె రంతుల్లా, బాబు, తదితరులు పాల్గొన్నారు. విజయ శేఖర్ రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి లు ఆ గ్రామంలో ఎన్నికలప్రచారం నిర్వహించారు. గ్రామ పెద్దలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని సత్వరం వారి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రానున్న ఎంపీటీసీ,జడ్పిటిసి,సర్పంచ్ ఎన్నికల్లో టిడిపి మద్దతుదారులకు ఓటు వేయాలని ఆ ఇద్దరు నాయకులుఅభ్యర్థించారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడుమామిడి.గోవిందయ్య,మైనార్టీ నాయకులు ఎస్.కె రంతుల్లా, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయ భారతి సయాని ఈనెల 22, 23 తేదీల్లో జిల్లాలో పర్యటనజిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**-నెల్లూరు, ఆగస్టు 22 : జాతీయ మానవ హక్కుల కమిషన్ ఎన్ హెచ్ ఆర్ సి**
**-జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయ భారతి సయాని ఈనెల 22, 23 తేదీల్లో జిల్లాలో పర్యటన**
**-జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

**నెల్లూరు, ఆగస్టు 22 : జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
జాతీయ మానవ హక్కుల కమిషన్ ఎన్ హెచ్ ఆర్ సి సభ్యురాలు విజయ భారతి సయాని ఈ నెల 22, 23 తేదీల్లో నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఆగస్టు 22వ తేదీ (శనివారం) ఉదయం 6.00 గంటలకు హైదరాబాద్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి, మధ్యాహ్నం 1.00 గంటలకు నెల్లూరుకు చేరుకుని సాయంత్రం 4.00 గంటల నుండి 6.00 గంటల వరకు నెల్లూరులోని బి.వి. నగర్‌లో గల జి.వి.ఆర్. కళాశాలలో విద్యార్థులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.
ఆగస్టు 23వ తేదీ (ఆదివారం) ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నెల్లూరులోని మద్రాస్ బస్ స్టాండ్ సమీపంలోని అభిరామ్ హోటల్ ఫంక్షన్ హాల్‌లో మేధావులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.
అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు నెల్లూరు నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి, మధ్యాహ్నం 3.45 గంటలకు తిరుపతికి చేరుకుంటారని తెలిపారు. సభ్యురాలు విజయ భారతి సయాని ఈ నెల 22, 23 తేదీల్లో నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఆగస్టు 22వ తేదీ (శనివారం) ఉదయం 6.00 గంటలకు హైదరాబాద్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి, మధ్యాహ్నం 1.00 గంటలకు నెల్లూరుకు చేరుకుని సాయంత్రం 4.00 గంటల నుండి 6.00 గంటల వరకు నెల్లూరులోని బి.వి. నగర్‌లో గల జి.వి.ఆర్. కళాశాలలో విద్యార్థులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.ఆగస్టు 23వ తేదీ (ఆదివారం) ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నెల్లూరులోని మద్రాస్ బస్ స్టాండ్ సమీపంలోని అభిరామ్ హోటల్ ఫంక్షన్ హాల్‌లో మేధావులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు నెల్లూరు నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి, మధ్యాహ్నం 3.45 గంటలకు తిరుపతికి చేరుకుంటారని తెలిపారు.

# లోకేష్ రెడ్‌బుక్‌తో భారత రాజ్యాంగానికి చేటు..

**- అమరావతి ఒక మాయాజాలం...అదొక జురాసిక్ పార్క్...**
**- సెల్‌ఫోన్ చంద్రబాబే కనిపెట్టినట్లుగా భావన...**
**-వైఎస్సార్ సీపీ రాష్ట్ర మాజీ లీగల్ సెల్ కన్వీనర్ చిత్తర్వు వెల్లడి...**

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి**
**సుబ్రహ్మణ్యం. ఆగస్టు. 22.**
రెడ్‌బుక్ పేరిట ఏపీ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ భారత రాజ్యాంగానికి చేటు తీసుకొస్తున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మాజీ లీగల్ సెల్ కన్వీనర్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది చిత్తర్వు నాగేశ్వరరావు అన్నారు. కష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం అంగలూరులోని మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ డైరెక్టర్ మెరుగుమాల బాలు నివాసంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భారత రాజ్యాంగం ప్రకారం చట్టాన్ని తమ చేతిలోకి తీసుకునే హక్కు ఏ పాలకులకు లేదని చిత్తర్వు చెప్పారు. ప్రతి పక్షంలోని వైఎస్సార్ సీపీ నాయకులను తామే శిక్షిస్తామన్నట్లుగా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని లోకేష్ ఏపీలో నడపటం వలన



సమాజంలో ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా మారిందన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాత్రింబవళ్లు నిద్రాహారాలు లేకుండా కష్టించి రచించిన భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచినట్లుగా రెడ్‌బుక్ రాజ్యాంగం పేరిట లోకేష్‌తో పాటు తన అనుయులు చట్టాన్ని తమ చేతిలోకి తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రెడ్‌బుక్ రాజ్యాంగానికి స్వస్తి చెప్పకపోతే ప్రజలే రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు. అమరావతి అనేది సీఎం చంద్రబాబు ఎన్నికల ప్రకటనలు వలె ఒక మాయాజాలంగా మారిందని చిత్తర్వు అన్నారు. అమరావతిలో రాజధాని నిర్మాణం అనేది ఊహల్లోనే తప్ప... ఆ ప్రాంతంలో నిర్మాణాలు జరగటం ప్రశ్నార్థకమేనని చెప్పారు. కొద్దిగా వర్షం కురిస్తేనే...మునకకు గురయ్యే అమరావతి ప్రాంతంలో జంతువులు తిరుగుతాయన్నారు. ఆ ప్రాంతాన్ని చిన్నపాటి జురాసిక్ పార్క్‌గా ఆయన అభివర్ణించారు. రూ.లక్ష కోట్లతో చంద్రబాబు తన జీవితాంతం నిర్మించినా...రాజధాని పూర్తి అవ్వటం అసాధ్యమన్నారు. ఎందరో మహానుభావులు అభివద్ధి చేసిన హైదరాబాదును తానే అభివద్ధి చేసినట్లుగా చంద్రబాబు చెప్పుకోవటం పరిపాటిగా మారిందన్నారు. అవసరమైతే సెల్‌ఫోన్ కూడా తానే కనిపెట్టినట్లుగా బాబు భావిస్తారన్నారు. ఇటీవల ప్రారంభమైన భోగాపురం ఎయిర్‌పోర్టును మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిర్మిస్తే...అదేదో తన గొప్పగా బాబు చెప్పుకున్నారని గుర్తు చేశారు. అదే పద్ధతిలో ఎవరో చేసిన ప్రతి పనిని తన ఖాతాలో వేసుకోవటం బాబుకు అలవాటేనని చిత్తర్వు పేర్కొన్నారు.

# చిన్నారులకు మెరుగైన సేవలు అందించాలి...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి.**
**సుబ్రహ్మణ్యం. ఆగస్టు.22.**
మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ చిన్నారులకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. మండలంలోని కౌతవరం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో శనివారం అంగన్‌వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీఓ ఇమ్రాన్ సందర్శించి, శిక్షణ పొందుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలతో మాట్లాడారు. జ్ఞాన జ్యోతి కార్యక్రమం ద్వారా



అంగన్‌వాడీ కార్యకర్తలకు అందిస్తున్న శిక్షణ అంశాలు, చిన్నారుల అభ్యాసం, మానసిక మరియు సామాజిక అభివద్ధికి సంబంధించిన అంశాలపై ఇమ్రాన్ అవగాహన కల్పించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అబ్దుల్ నసీరున్నీసా, శిక్షకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి నల్లపరెడ్డి నివాసానికి మిథున్ రెడ్డి.

**నెల్లూరు, ఆగస్టు 22, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
రాజంపేట వైసీపీ పార్లమెంట్ సభ్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి నేడు నెల్లూరులోని మాజీ మంత్రివర్యులు, వైసీపీ రాష్ట్ర సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మరియు వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపరెడ్డి రజత్ కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా వారు పరస్పరం ఆప్యాయంగా పలకరించుకుని, తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణతో పాటు ముఖ్యంగా స్థానిక సంస్థలలిమాజీ మంత్రి నల్లపరెడ్డి నివాసానికి మిథున్ రెడ్డి.
రాజంపేట వైసీపీ పార్లమెంట్ సభ్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారు నేడు నెల్లూరులోని మాజీ మంత్రివర్యులు, వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మరియు వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపరెడ్డి రజత్ కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా వారు పరస్పరం ఆప్యాయంగా పలకరించుకుని, తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణతో పాటు ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు తదితర



అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.లి ఎన్నికలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

# ఏ రాజకీయ నాయకుడు జీవితాంతం అధికారంలో ఉండరు!

## వైఎస్సార్ సీపీ రాష్ట్ర మాజీ లీగల్ సెల్ కన్వీనర్ చిత్తర్వు

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.22.**

జీవితాంతం ఏ రాజకీయ పార్టీకి చెందిన నాయకుడు అధికారంలో ఉండరని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మాజీ లీగల్ సెల్ కన్వీనర్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది చిత్తర్వు నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని పెంజెంద్రలో అనామలీస్‌కు సంబంధించి శనివారం నిర్వహించిన సభలో తన ఓటుకు చెందిన ధవ పత్రాలను ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్‌కు చిత్తర్వు అందించారు. ఐదేళ్లు కాకుండా జీవితాంతం అధికారంలో ఉంటామనుకునే రాజకీయ నాయకులు ఇకనైనా



కళ్లు తెరవాలని చిత్తర్వు అన్నారు. ఈ ఆధునిక ప్రపంచంలో విద్యపై అన్ని వర్గాల ప్రజలు మక్కువ చూపటంతో ఓటు హక్కుపై అందరికీ అవగాహన వచ్చిందన్నారు. తమ ఓట్లను కాపాడుకుంటే...అవే తమ ఆయుధాలని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. అధికారులు కూడా అనవసరంగా చిన్నపాటి కారణాల వలన ఓట్లు తొలగించకూడదని హితవు పలికారు. ప్రస్తుతం 'సర్'లో అధికారులు పనితీరు బాగుందని చిత్తర్వు కితాబిచ్చారు. కార్యక్రమంలో డెప్యూటీ ఎంపీడీఓ అంజనాదేవి, ఆర్ఐ హనుమంతరావు, గ్రామ కార్యదర్శులు పామర్తి దుర్గా నాగ మల్లేశ్వరరావు, భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెండవ శనివారము శ్రావణమాసం వేడుకలు

**అమడగూరు రిపోర్టర్ (నరసింహులు)**
**జనసముద్రం న్యూస్ అమడగూరు 22/08/2026**

ఆమడగూరు మండలంలోని తాత కొమ్మల ఆంజనేయస్వామి లోకోసల్లి కంచర వాండ్లపల్లి వెంకటనారాయణ పల్లి మలక వారి పల్లి పేరవాండ్లపల్లి మాబడి మేకలపల్లి ఆమడగూరు సీకిరేవులపల్లి కొలిమిరాలపల్లి కసాముద్రం జెకె పల్లి వడ్డిపల్లి మహమ్మదాబాద్ క్రాస్ వివిధ గ్రామాల అర్చకులు మహమ్మదాబాద్ పిచ్చిలకొండ శ్రీ ఆంజనేయస్వామి అర్చకులు పుష్పగిరి వెంకటేశ్వర ప్రసాద్ అర్చకులు పూజారి ఆధ్వర్యంలో ఘనంగా రెండవ శనివారము శ్రావణమాస వేడుకలు ఘనంగా ఆయా గ్రామాల పూజారులు భక్తులు కోరికలు నెరవేరిన భక్తులు ఆంజనేయస్వామి కృపవలన వివిధ గ్రామాల భక్తులు ఘనంగా నిర్వహించారు

ఈ సందర్భంగా భక్తులు మహమ్మదాబాద్



పిచ్చిలకొండశ్రీఆంజనేయస్వామి దర్శించుకోవడానికి శనివారము ఉదయము 5 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వందలాది మంది భక్తులు హాజరై పూజా పోలహారాలు కొబ్బరి టెంకాయలు కాయ కర్పూరము పూజా కార్యక్రమాలతోకార్యక్రమాలు నిర్వహించి తలమర్లవాండ్లపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఘనంగా ప్రతిష్ఠాపన చేశారు

ఈ సందర్భంగా భక్తులు జయమ్మ యనమల గంగలప్ప గొందిపల్లి వెంకటరమణ పెద్ద రెడ్డప్ప రెడ్డమ్మ కసముద్రము రమణమ్మ కావేశ్వరి సుందరమ్మ వందలాదిమంది భక్తులు అనుకున్న కోరికలు నెరవేరిన వారు ఆ ఆంజనేయస్వామి ఆశీర్వాదం వల్ల మా కోరికలు నెరవేరినాయని అందువలన

మా కోరిక నెరవేరడానికి సమస్యలు

పరిష్కారమయ్యాయి అందువలన ఈ శ్రావణ మాసంలో కూడా ప్రతి శనివారము పూజా కార్యక్రమాలు చేసుకుంటామని భక్తాదులు తెలిపారు ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

# పార్టీ నియమాలను ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షులు నూకల రాము వెల్లడి.

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఆగస్టు 22,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని , పార్టీ నియమాలను ఉల్లంఘించి వ్యవహరించిన వారిపై చర్యలు తప్పవు అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షులు నూకల రాము పేర్కొన్నారు, కొయ్యలగూడెం గ్రామానికి చెందిన కడిమి సూరిబాబు గుంటూరు మాజీ ఎమ్మెల్యే ముస్తఫా మధ్యన వ్యాపార లావాదేవీలు జరగగా వారి వ్యక్తిగత విషయాలను పార్టీ మీద ఆపాదించి అందులో జగన్మోహన్ రెడ్డి గారి ప్రమేయం ఉన్నట్లు ప్రస్తావించడం సరికాదు అని నూకల రాము పేర్కొన్నారు అందుకు సంబంధించి జిల్లా పార్టీ నుంచి అందిన ఆదేశాల మేరకు సూరిబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు



రాము పేర్కొన్నారు ఇకపై పార్టీ కార్యకలాపాలలో సూరిబాబు పాల్గొనరాదని రాము తెలిపారు వ్యక్తిగత లావాదేవీలకు పార్టీలకు ఏ విధమైన సంబంధం లేదని స్పష్టం చేశారు రానున్న రోజుల్లో పార్టీ అధికారమే ధ్యేయంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు వ్యాపార లావాదేవీలు వ్యక్తిగత విషయాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఆపాదించడం సరికాదని ఆయన హితో పలికారు వ్యక్తిగత లావాదేవీలను వ్యక్తిగతంగానే పరిష్కరించుకోవాలని రాము పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తుమ్మలపల్లి గంగరాజు కొయ్యలగూడెం మండల పరిషత్ అధ్యక్షులు గంజి మాల రామారావు చిక్కాల దుర్గాప్రసాద్ గంటా రమేష్ పలివెల దుర్గారావు చీమకుర్తి సత్యనారాయణ దూలపల్లి కాంతారావు చిలిపి రవి అశోక్ భీమరాజు తో పాటుగా పలువురు అంబేద్కర్ సేవా సంఘం నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఐసీటీ, ఏఐ శిక్షణ ఇవ్వాలి: మంత్రి లోకేష్‌కు ఉపాధ్యాయుడి వినతి

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 22/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక రఘుదేవపురంలోని పి.యం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శనివారం నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు జి.శేఖర్ నేరుగా మాట్లాడారు. పునర్వ్యవస్థీకరించిన కాంప్లెక్స్ సమావేశాలు ఉపాధ్యాయులకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని వివరించారు. పాఠశాలల్లో కంప్యూటర్ టెక్నాలజీ వసతులు



కల్పించాలని, విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధించేలా ఉపాధ్యాయులకు తగిన శిక్షణ ఇవ్వాలని మంత్రిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి లోకేష్ తప్పనిసరిగా ఆ దిశగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలోతూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు, మండలాధిపతి కే.స్వామినాయక్,కాంప్లెక్స్‌హెచ్ఎంఎం.శ్యామలాదేవి మరియు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కోట్ల మంది సినీ అభిమానులకు పండుగ రోజు చిరంజీవి పుట్టినరోజు

**- భీమవరం విజయలక్ష్మి థియేటర్ ప్రాంగణంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు**

**- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం ఆగస్టు 22 జనసేన ప్రతినిధి ధనంజయ్**

ఇది కేవలం ఒక తేదీ కాదని, కోట్ల మంది సినీ అభిమానులకు పండుగ రోజు అని, తెలుగు సినిమాను తన నటనతో, డ్యాన్స్‌తో దశాబ్దాల పాటు శాసించిన చిరంజీవి పుట్టిన రోజు అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటి చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. మెగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో భీమవరం విజయలక్ష్మి థియేటర్ ప్రాంగణంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే అంజిబాబు కేక్ కట్ చేసి మాట్లాడారు. అద్భుతమైన నటన, కష్టపడే తత్వంతో ప్రేక్షకుల హృదయాల్లో మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ఎంతోమంది అభిమానులను సంపాదించుకోవడంతో పాటు తెలుగు సినిమా ఖ్యాతిని మరింతగా పెంచిన వ్యక్తి



చిరంజీవి అని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, ఎఎంసి వైస్ చైర్మన్ బండి రమేష్ కుమార్, పత్తి హరివర్ధన్, వబిలిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ చిరంజీవి కేవలం సినీ రంగానికే పరిమితం కాకుండా సమాజ సేవలోనూ తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. మెగా యూత్ ఫోర్స్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కన్వీనర్ వలవల ఫణి కుమార్, టౌన్ కన్వీనర్ బండి



తరుణ్, అధ్యక్షులు యర్రంశెట్టి శ్రీనివాస్, సంఘ సేవకులు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ చిరంజీవి రక్తనిధి, నేత్రనిధి వంటి సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఎంతోమందికి అండగా నిలిచారని, తద్వారా సమాజం పట్ల తన బాధ్యతను చాటుకున్నారని అన్నారు . కృష్ణకాంత్, యాతం స్వామి, కొప్పర్తి కోటి, దీపక్, పుప్పాల జనార్ధన్, తోట నికిత్, యార్లగడ్డ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోవింద నామస్మరణతో మార్మోగిన చిన్న వెంకన్న క్షేత్రం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు22 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం భక్తులతో పోటెత్తింది. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే క్షేత్ర పరిసరాలు గోవింద నామస్మరణతో మారుమోగాయి.భక్తుల రద్దీ కారణంగా తూర్పు రాజగోపురం, అనివేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్‌లు కిక్కిరిసిపోయాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. ప్రసాదం కౌంటర్లు, కళ్యాణ కట్ట , ఉచిత ప్రసాద వితరణ కేంద్రాల వద్ద భక్తుల రద్దీ పెరిగింది.వృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేక క్యూలైన్ల ద్వారా దర్శనం కల్పించారు. స్థానికులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు.క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ,సిబ్బంది ఎప్పటికప్పుడు త్రాగునీరు, అందజేశారు.నిత్య అన్నదాన



శ్రీ స్వామివారి తొలి హారతిని దర్శించుకుంటున్న భక్తులు.

పథకంలో వేలాదిమంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయంలో జరిగిన శ్రీవారి నిత్య కల్యాణంలో 122 జంటలు పాల్గొన్నారు.ఆలయ కార్యనిర్వాహణ అధికారి వి. త్రినాథరావు అన్ని విభాగాల పర్యవేక్షించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా సిబ్బందికి ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేశారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

# పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలి



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రమణ్యం. ఆగస్టు.22.**

పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు పారిశుధ్య పనులను గ్రామాల్లో చేపట్టాలని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ అన్నారు. గుడ్లవల్లేరు గ్రామంలో శనివారం నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్య పరిస్థితులను పరిశీలించి, రహదారుల వెంట పెరిగిన పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఇమ్రాన్ సూచించారు. పారిశుధ్య పనుల్లో సిబ్బంది సమన్వయంతో పనిచేసి గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతి గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు సవరణ షెడ్యూల్‌ను వినియోగించుకోండి : తహసీల్దార్



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.22.**

ఓటర్లు సవరణ షెడ్యూల్‌ను వినియోగించుకోవాలని తహసీల్దార్ బి.లోకరాజు తెలిపారు. శనివారం అంగలూరులో అనామలీస్‌కు సంబంధించి శనివారం నిర్వహించిన సభలో ఓటర్ల నుంచి ధవ పత్రాలను ఆయనతో పాటు గుడ్లవల్లేరులో ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ స్వీకరించారు. క్లెయిములు, అభ్యంతరాలను సెప్టెంబరు 28వ తేదీ వరకు దాఖలు చేయవచ్చునని తహసీల్దార్ లోకరాజు తెలిపారు. అక్టోబరు 10వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురణ ఉంటుందన్నారు. ఓటర్ల నుండి చేర్పులు, తొలగింపులు మరియు సవరణలు (ఫారం 6, 7,8) క్లెయిములు స్వీకరించుటకు స్పెషల్ క్యాంపులను ఆగస్టు 23, 29, 30వ తేదీల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఆయా పోలింగు కేంద్రాల పరిధిలో సంబంధిత బీఎల్ఓ ద్వారా స్వీకరించబడునని చెప్పారు. ఓటర్లు తమ పేర్లను పరిశీలించుకొనుటకు సంబంధిత బీఎల్వోల వద్ద డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితా ఏఎస్‌డీడీ జాబితాలు మరియు ఫారం 6, 7, 8 8ఏ లకు సంబంధిత బీఎల్వోల వద్ద అందుబాటులో ఉంటాయన్నారు. 1819 సంవత్సరాల వయస్సు గల యువ ఓటర్ల కొత్తగా ఓటు నమోదు చేసుకొనుటకు కొరకు ఫారం 6తో పాటు డిక్లరేషన్ ఫారం (ఎన్నెక్స్యూ ్చర్ డి) కూడా జతపరచి దరఖాస్తు చేయవలసినదిగా కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రత్యేక క్యాంపుల్లో వారి బూత్ లెవల్ ఏజెంట్లు కూడా హాజరు అయ్యేలా చూడవలసినదిగా సూచించారు. యు ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వారి ఓటు నమోదు చేసుకోవలసినదిగా తహసీల్దార్ లోకరాజు కోరారు.

# దళిత వాడలను పట్టించుకోని పంచాయతీ సిబ్బంది

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 22/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక ఇనుగంటివారిపేట గ్రామంలోని దళితవాడల్లో, బాబు జగజీవన్ రావు విగ్రహం పరిసరాల్లో 40 వ వార్డు టిడిపి ఇంచార్జ్ వీధి స్వామి, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వీధి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కలుపు మందు పిచికారీ చేశారు. పంచాయతీ సిబ్బందికి ఎన్నిసార్లు విన్నవించినా దళితవాడల్లో పారిశుధ్య సమస్యలను పట్టించుకోవడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం



ప్రారంభం కావడంతో పిచ్చి మొక్కలు, పొదలు పెరిగి పాములు, ఇతర విషకీటకాలు చేరే ప్రమాదం ఉందని, దీనివల్ల స్థానికంగా తీవ్ర భయాందోళనలకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# నేరాలపై యువత అవగాహన కలిగి ఉండాలి: సీతానగరం ఎస్ఐ శ్రీను నాయక్

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 22/ జనసముద్రం న్యూస్ :**

యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సీతానగరం ఎస్సై శ్రీను నాయక్ సూచించారు. శనివారం మండలంలోని ముగ్గళ్ళ గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనంలో గ్రామస్థులు, యువతతో కలిసి 'యూత్ కనెక్ట్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీను నాయక్ మాట్లాడుతూ గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు



బానిసలైతే జీవితాలు నాశనమవుతాయని, ఆరోగ్యంతో పాటు కుటుంబ గౌరవం దెబ్బతింటుందని సూచించారు. చిన్నచిన్న విషయాలకు అనవసరమైన గొడవలకు వెళ్లి పోలీస్ కేసుల్లో చిక్కుకోవద్దని తెలిపారు. కేసులు నమోదైతే ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత అవకాశాలు కోల్పోయి భవిష్యత్తు పాడవుతుందని, అలాగే ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, తెలియని లింక్‌లను క్లిక్ చేయకూడదని, ఒటిపిలు ఎవరికీ చెప్పకూడదని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram